RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ    సంపుటి : 12  సంచిక : 317    శనివారం, ఫిబ్రవరి 08, 2025 ,    పేజీలు - 8  వెల : 3/-




## పిసిసి కార్యవర్గం కూర్పుపై

# కెసి వేణుగోపాల్ చర్చలు

### చివరగా సిఎం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణు గోపాల్ సుదీర్ఘ చర్చలు జరిపారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. ఆ క్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి



మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం.

## ఆర్టీసీ కార్మికులక సమ్మె నోటీస్‌పై 10న చర్చలు

### చర్చలకు కార్మిక సంఘలాను ఆహ్వానించిన ఆర్టీసీ



**హైదరాబాద్,ఫిబ్రవరి7:** ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సిద్ధమవు తోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆ పరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రా న్ని కార్మిక సంఘాల నేతలు అంది ంచారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది. ప్రభుత్వ ంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్‌సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ-బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది.

### మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

## 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్



యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలం గాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యో గాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటి లియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతిని ధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మా ట్లాడుతూ.. పరిశ్రమల సా ్థపన, పెట్టుబ డులను ఆకర్షించేందుకు వీ లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

## కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ

# సంచలన నిర్ణయం

**ముంబై,ఫిబ్రవరి7:** విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను



ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది.

## మంత్రివర్గ విస్తరణ

# అంతా అధిష్టానం అభీష్టమే

### పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్టానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు.

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

### దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు

### మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి7:** నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.

### వరుసగా రెండురోజులు

## స్కూళ్లకు సెలవులు



**హైదరాబాద్,ఫిబ్రవరి6:** వరుసగా రెండు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. ఇప్పటికే విద్యార్థులకు జనవరిలో భారీగా సెలవులు వచ్చాయి. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు సెలవులు దొరకడంతో విద్యార్థులు సందడిగా గడిపారు. అయితే వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రిపరేషన్‌తో బిజీ అయిపోయారు స్టూడెంట్స్. అయితే ఫిబ్రవరిలో మరో రెండు రోజుల పాటు సెలవులు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ఆదివారాలు రాగా మరో రెండు రోజులు కూడా సెలవు దొరకనున్నాయి.

## సమస్యలపై నేరుగా తన వద్దకే రావాలి

### ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. దీంతో, తాజా పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసారు. గీత దాట వద్దని.. ఏ సమస్య ఉన్నా తమ వద్దకు రావాలని సూచించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ కేబినెట్ విస్తరణ.. నామినేటెడ్ పదవులు.. పీసీసీ కార్యవర్గం పై చర్చించనున్నారు. ఇదే సమయంలో రేవంత్ కేబినెట్ లో మరో డిప్యూటీ సీఎం పదవి బీసీ వర్గాలకు ఇవ్వాలనే ప్రతిపాదన పైన ఆసక్తి కర చర్చ మొదలైంది. తెలంగాణ కాంగ్రెస్‌లో కొందరు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దీంతో, ఎమ్మెల్యేలతో నేరుగా సమావేశం కావాలని రేవంత్ నిర్ణయించారు. అందులో ముందుగా సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. తాను చెప్పదలచుకున్నది స్పష్టం చేసారు. కొందరు ఎమ్మెల్యేలు తమ వాదన వినిపించారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కుల గణన నివేదిక.. తాజాగా అసెంబ్లీ తీర్మానాల గురించి పార్టీ అధి నాయకత్వానికి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు గురించి వివరించనున్నారు.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

### ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ

### : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ఓటర్ల జాబి తాలో ఎన్నో అవకతవకలు చోటుచేసు కున్నా యని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహు ల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమో దుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహా రాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబం ధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయట పడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన( ఉద్దవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన



జాబితా ఎక్కువుగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోద య్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు.

## సంగారెడ్డిలో రామ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :** రామ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి శుక్రవారం పూల మాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం మాట్లాడుతూ అణగారి నా వర్గాల కోసం గ్రామా అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలు నేటి మహిళలకు పునికి పుచ్చుకోవాలని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి మహిళలందరూ రామాబై బాటలో నడిచి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు రామా బాయ్ అంబేద్కర్ ఆశయ సాధనలో నడుచుకోవడం నేటి మహిళలు గాని పురుషులు గాని ఉన్నతమైన చదువులు చదివి అనగానే వర్గాలను మర్చిపోకూడదని ఆయన గుర్తు చేశారు. ఈ పదవి ఉన్న లేకపోయినా అనగారిన జాతులను ముందుకు నడిపినటువంటి మీరాబాయి అంబేద్కర్ గారిని ఎప్పుడు మర్చిపోవద్దని ఆయన తెలిపారు.

## పార పట్టిన ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్

### రైల్వే ట్రాక్ పనిలో భాగంగా



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అయోధ్య చౌరస్తాలో రైల్వే ట్రాక్ పనులు నేపథ్యంలో వాహనదారులు దారి మళ్ళించే విషయంలో సిఐ హనుమాన్ గౌడ్ పారపట్టి మట్టి తెప్పించి గుంతలు పుడుస్తూ వాహనదారులు ఇబ్బంది పడకుండా తనే పారపట్టి మట్టిని చదును చేశారు అటుగా వెళుతున్న వాహనదారులు మరియు ప్రజలు ఒక సీఐ హెూదాలో ఉండి పారపట్టి చదును చేస్తుండడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి ట్రాఫిక్ సిఐని మేము ఇంతకుముందు చూడలేదు చూడబోము కూడా అని అటుగా వెళుతున్న ప్రజలు తెలిపారు సిఐ హనుమాన్ గౌడ్ మేడ్చల్ లో ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాల గురించి పలుమార్లు సూచనలు జాగ్రత్తలు కూడా వాహనదారులకి ఆటో యూనియన్ వాళ్లతో సమీక్షించడం ఎప్పటికప్పుడు పలు జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం సిఐ హనుమాన్ గౌడ్ ప్రత్యేకత.

## హైడ్రా కమిషనర్ మాట్లాడిన తీరుకు చప్పట్ల వర్షం



**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలోని ఐలాపూర్ రాజగోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామవాసి సుప్రీంకోర్టు న్యాయవాది ముఖీం కమిషనర్ రంగనాథ్ ని తెలుగు వచ్చా అంటూ ప్రశ్నించారు. మరు చెప్పేది మీరు చెప్పండి. ఓవర్ యాక్షన్ చేయొద్దంటూ రంగనాథ్ హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడిన తీరుకు అక్కడున్న వారందరూ చప్పట్ల వర్షం కురిపించారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ గౌడ్ మృతి



**గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్ :** ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ శుక్రవారం మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమం లో అతి కీలకంగా పనిచేసిన ఆయన 2 సార్లు ఉమ్మడి జిన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. బొంతపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా, కార్మిక నాయకుడిగా ఉమ్మడి మండలానికి ఎన్నో సేవలను అందించారు. ఆయన మృతితో మండల వ్యాప్తంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

## మండలానికి చేరిన స్థానిక సంస్థల ఎన్నికల సామాగ్రి

**నాగల్ గిద్ద మండల్ ఫిబ్రవరి /7/ :** నాగల్ గిద్ద ఎంపీడీవో కార్యా లయం లో ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న ఎంపీడీవో మహేశ్వర రావు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండ లం లోని 33 గ్రామ పంచాయతీలకు చెందిన ఎన్నికల సామాగ్రి శుక్రవారం మండల కార్యాలయానికి చేరుకున్నాయి ఈ సందర్భంగా ఎంపీడీవో మహేశ్వర రావు సామాగ్రిని పరిశీలించారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

### బంధువుల పై అనుమానం వ్యక్తం చేసిన మృతుని భార్య

. **కొండపాక మండల్ :** చేరియల్ మండలం ఆకునూర్ గ్రామానికి చెందిన దొండకాయల కనకయ్య, లక్ష్మి దంపతులు కూలి పని చేసుకుంటూ సిద్దిపేట పట్టణం లోని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్నారు. ఆకునూర్ లో ఉన్న పొలం పనులనిమిత్తం గురు వారం రోజు మధ్యాన్నం అందజా మూడు గంటల సమయం లో సిద్దిపేట లోని ఇంటి నుండి టీవీఎస్ ఎక్సల్ నెంబర్ ఏపీ 09ఏజెడ్ 7907గల దానిపై బయల్దేరి వెళ్లాడని, రాత్రి 9గంటలవరకు కూడా తిరిగి ఇంటికి రాకపోవడం తో ఆయన ఫోన్ కు కాల్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది అని తెలిపింది. శుక్రవారం ఉదయం రాజీవ్ రహదారి నుండి సేలంపు మీదుగా బందారం వెళ్ళే రోడ్డులో అట్లగుట్ట దగ్గర రోడ్డు పై నా భర్త కనకయ్య చనిపోయి ఉన్నాడని గుర్తించి పరిశీలించగా మెడ చుట్టూ నల్లగా కమిలిన గాయము ఉందని, నా భర్త కనకయ్య మృతికి భూమి తగాదాలో భాగంగా జప్తినాచారం గ్రామనికి చెందిన మా ఆడబిడ్డ యాదవ్వ, ఆమె భర్త అబ్బు లింగం, అబ్బు కృష్ణమూర్తి,

## శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన

**మేడ్చల్ జవహర్ నగర్ :**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ కెసిఆర్ కూరగాయల మార్కెట్ సమీపంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు భాస్కర్, యాదగిరి యాదవ్, సాయికృష్ణ తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పరిశ్రమల్లో నిలిచిపోయిన పనులు

# అగమ్య గోచారంగ యజమానుల పరిస్థితి






## కలెక్టర్ స్పందించాలని వినతి

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**

ప్రభుత్వం రైతుల నుండి భూములు తీసుకుని పరిశ్రమల ఏర్పటుకు ప్రయివేటు వ్యక్తుల ఏర్పాటు చేసుకోవాడనికి విలువైన భూములను పరిశ్రలకు ఇస్తూఉత్తర్వులు జారీ చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా పరిశ్రమల ఏర్పాటుకు 2 సంవత్సరాలు గడువు విధించింది ఆలోపు కట్టకపోతే వారికి లభించే సబ్సిడీలు ఇతర లోన్ లు నిలిపివేస్తారు.రెండో సారి కూడా కట్టకపోతే వాటిని ప్రభుత్వం తిరిగి తీసుకుంటారు.అని కొండాపూర్ జేఏసి కమిటీ సభ్యులు పరిశ్రమ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల ప్రకారం పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం భూములు తీసుకున్న విషయం తెలిసిందే ఇది ఇలా ఉండగా పరిశ్రమల ఏర్పాట్లో మొదలుగా ఉపయోగించే మొరం ఇతర మెటీరియల్ భూమి లెవెల్ చేసుకునే పక్రియా చేస్తున్నారు. మనోహరబాద్ మండలం కొండాపూర్ కల్లకల్ ముప్పిరెడ్డిపల్లి లో ఉన్న పరిశ్రమలకు అవసరమైన మట్టి కోసం ఐలా జేఏసీ టీమ్ మైనింగ్ అనుమతుల కోసం గత రెండు నెలలుగా వేచి చూస్తున్నారు.అన్ని పూర్తయిన మైనింగ్ ఏడి రిటైర్మెంట్ కావడంతో ఇప్పుడు ఆ పదవి కాలిగ ఉంది దీంతో అనుమతులు ఇతర కార్యక్రమాలు ఆగిపోయి పరిశ్రమలు ఇటు గుత్తేదారు లు అయోమయంలో పడిపోయారు.వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేదంటే తాము తీవ్ర స్థాయిలో నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నల్లవల్లిలో మూడో రోజూ నిరసనలు..

# రహదారిపై బైఠాయించి ధర్నా





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనపై గ్రామస్తుల నిరసనలు మూడో రోజూ కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలియజేస్తూ డంపింగ్ యార్డ్ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గ్రామ మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు నిరసన నిర్వహిస్తున్నారు. "పర్యావరణాన్ని కాపాడండి, భూములను కలుషితం చేయొద్దు" అంటూ నినాదాలు చేస్తున్నారు.. డంపింగ్ యార్డ్ వల్ల భూగర్భ జలాలు, పంట భూములు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే ఆందోళనను ఇంకా ఉధృతం చేస్తామని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేసే వరకు పోరాటం హెచ్చరిస్తున్నారు.నిరసనలు తీవ్ర రూపం దాల్చకుండా ఉండేందుకు పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండల వ్యాప్తంగా మున్సిపాలిటీలో గ్రామాల్లో పోలీసులు గట్టి నిఘా పెట్టారు.

## బొప్పన సత్యనారాయణ 14వ వర్ధంతి

**సత్తుపల్లి// :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో శుక్రవారం తాళ్లమడ గ్రామం లో సిపిఐ(ఎం) బొప్పన సత్యనారాయణ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. బొప్పన సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వర్ధంతి సభ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, మోరం పూడి పాండురంగారావులు మాట్లాడుతూ బొప్పన సత్యనారాయణ జీవిత పర్యాంతం రైతులకు, కార్మికుల, కష్టజీవుల సమస్యలపై పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు, పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తను నమ్మిన సిద్ధాంతం కోసం, సొంత ప్రయోజనాలు సైతం పక్కనపెట్టి తాళ్ళమడ గ్రామంలో పార్టీ నూతన శ్రేణులకు వెళ్లేందుకు చివరి కంటా పని చేశారని కొనియాడారు, వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణం కోసంపాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి కొలిక పోగు సర్వేశ్వరరావు, వేపులపాటి కుమారస్వామి, ఎలగం కృష్ణ, అయినంపూడి సనంధన్ రావు, ఓ బిల్లనేని రామారావు , పున్నమయ్య, జగపతిరావు, బొప్పన వెంకటేశ్వరరావు, బాల నరసమ్మ,లక్ష్మి, రమాదేవి, ఏపూరి తిరుమలరావు, నున్న జగన్ మోహన్ రావు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మద్దతు

### తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్

**సత్తుపల్లి/ :** ఖమ్మం, నల్గొండ, వరంగల్ టీచర్స్ నియోజకవర్గ ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పోటి చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మద్దతు ఇస్తున్న ట్లు గా తెలంగాణా గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్- 475 రాష్ట్ర కౌన్సిలర్ పి.సత్యనారాయణ ప్రకటిం చారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణకు నిజాయితీగా పాటుపడుతూ, టీచర్స్ సమస్యలపై శాసన మండలిలో గొంతెత్తి మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఉద్యమ నాయకుడిని గెలిపించాలిని తెలంగాణా గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ పి. సత్యనారాయణ తెలియజేసారు.

## పార్లమెంట్ వేదికగా ప్రధాని మోదీ కాంగ్రెస్పై చేసిన ఆరోపణలు అర్ధరహితం: ఎస్ ఐ ఆర్ జి ఎఫ్ నేత చీళ్ళ

**సత్తుపల్లి మన న్యూస్ ఫిబ్రవరి 7.** కాంగ్రెస్ పార్టీకి కుటుంబమే ఫస్ట్ కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతుందని పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ నిరాధార ఆరోపణలు చేయడాన్ని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు చీళ్ల నాగేశ్వరరావు, పసల ఏడుకొండలు ఒక ప్రకటనలో ఖండించారు .కాంగ్రెస్ కు కుటుంబమే ఫస్ట్ అంటే దేశ ప్రజలంతా ఒక కుటుంబం అని వారి అభివృద్ధి సంక్షేమం రక్షణలే మొదటి ప్రామాణికమని బుజ్జగింపు రాజకీయాలు అంటే అభివృద్ధి సంక్షేమాన్ని వ్యతిరేకించే వైరు పక్షాల్ని బుజ్జగించి పాలనలో భాగస్వామ్యం చేయమని వారు గొప్ప అర్థాన్ని చెప్పారు

## ఏర్పేడు. మండలాన్ని దావత్ గా

**ఏర్పేడు :** తాసిల్దార్ అనుకున్నాను కానీ ప్రతి పేదవాడిని మోసం చేస్తూ ఇలాగా ప్రతి ఫైవ్ స్టార్ హెూటల్ నుంచి భోజనాలు తెప్పించుకుంటూ బిర్యాని తెప్పించుకుంటూ ప్రతి ఒక్క సిబ్బందిని భయపెడుతూ నేను ఆడిందట పాడింది పాట అనుకుంటూ నడుస్తు అతి త్వరలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలంటూ దయచేసి ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వాన్ని కూడా కోరుకుంటూ ఏర్పేడు కు వచ్చిన ప్రతి ఒక్కరు కూడా ఎమ్మార్వో అనేవాళ్ళు ఇంతకు మునుపు కూడా మా ఛానల్ ఎంతో బాధపడి పెట్టడం జరిగింది దయచేసి అధికారులు స్పందించి ప్రతి ఒక్కరు కూడా బాగుండాలని ఇది సమాజం అని మర్చిపోకూడదని పేద ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ తేదీ 07 ఫిబ్రవరి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులందరికీ చల్లా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరి పైన అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. శ్రీ అయ్యప్ప అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఈదుల రవీందర్ రెడ్డి,ఎర్రోజు గోపాల చారి, మంద చక్రధర్ రెడ్డి,రఘు,మాజీ మానకొండూర్ కాంగ్రెస్ యువజన నాయకుడు అంతగిరి వినయ్,అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనంద్ శర్మ, బందారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ వస్తువులతో మీ మోచేతుల నలుపు మాయం

మీ మోచేతులు నల్లగా, మురికిగా ఉన్నాయా? ఈ వస్తువులతో మీ మోచేతులు శుభ్రం చేస్తే శుభ్రంగా, మృదువుగా మారుతాయి. ఆ వస్తువు లేంటో ఇప్పుడు తెలుసుకుందాం మురికిగా ఉన్న మోచేతులు మీ అందాన్ని పాడు చేయడమే కాకుండా కొన్నిసార్లు మీ ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. మోచేతులలో మురికి, మెలనిన్ పేరుకు పోయి అవి నల్లగా మారుతాయి. కాబట్టి, మోచేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకో వడం ముఖ్యం. కొన్ని ఇంటి నివారణలు, సరైన జాగ్రత్తలతో, మీరు మీ మోచేతులను శుభ్రంగా, మృదువుగా మెరిసేలా చేసుకోవచ్చు. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం. **1. నిమ్మకాయ, తేనె** నిమ్మకాయ ఒక సహజ బ్లీచింగ్ ఏజెంట్. అయితే తేనె చర్మాన్ని తేమ చేస్తుంది. ఒక నిమ్మకాయను కోసి, దానికి కొన్ని చుక్కల తేనె కలపండి. దీన్ని మోచేతులపై అప్లై చేసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి 3-4 సార్లు దీన్ని పునరావృతం చేయండి.

# ఉదయాన్నే 5 గంటలకు విద్యార్థి తలుపు కొట్టిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి :**'విద్యార్థుల ఇంటి తలుపు తట్టే' కార్యక్రమాన్ని షురూ చేసిన ఆయన.. జిల్లాలో పదో తరగతి ఫలితాలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.అందరూ ఒకేలా వ్యవహరించరు. పని అందరూ చేస్తారు. కొందరు మాత్రం మనసు పెట్టి చేస్తారు. తమకున్న పరిమిత అధికారంలో ఏదో ఒకటి చేయాలని తపించే ఉన్నతాధికారులకు నిలువెత్తు రూపంగా నిలుస్తారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నిలుస్తారు. జిల్లా పాలనాధికారిగా వ్యవహరిస్తున్న ఆయన.. పదో తరగతి విద్యార్థులకు స్ఫూర్తి రగిలించేలా.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ.. విద్యలో వెనుకబడిన వారిని ఉత్సాహపరిచి.. వారికి మంచి మార్కులు వచ్చేలా చేయటం కోసం ఆయన సరికొత్త కార్యక్రమాన్నిచేపట్టారు.'విద్యార్థుల ఇంటి తలుపు తట్టే' కార్యక్రమాన్ని షురూ చేసిన ఆయన.. జిల్లాలో పదో తరగతి ఫలితాలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం తెల్లవారుజామున ఐదు గంటల వేళలో.. జిల్లాలోని మారుమూల గ్రామాలకు వెళ్లి.. సదరు పదో



తరగతి విద్యార్థి ఇంటి తలుపు తట్టటం.. చదువుకోవాలని ఉద్బోధించటంతో పాటు.. చదువు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించే సూచనలు చెప్పే తీరును చూస్తే వావ్ అనాల్సిందే.తాజాగా తెల్లవారుజామున ఐదు గంటల వేళలో జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం పరిధిలోని దేశ్యతండాను సందర్శించారు. గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి దేవరకొండ భరత్ చంద్రాచారి ఇంటికి వెళ్లిన ఆయన.. తలుపు తట్టి.. "నేను కలెక్టర్ హనుమంతరావును" అని పరిచయం చేసుకోవటమే కాదు.. పరీక్షల్లో ఎలా ఉత్తీర్ణత సాధించాలన్న దానికి కొన్ని సూచనలు చేశారు. తాను చేపట్టిన విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాన్ని షురూ చేశారు.విద్యార్థి భరత్చంద్రను.. చదువు అయ్యాక ఏం కావాలనుకుంటున్నావు? అని అడగ్గా.. పోలీసు అధికారిని కావాలనుకుంటున్నట్లు చెప్పారు. తాను అండగా ఉంటానని చెప్పిన కలెక్టర్.. సదరు విద్యార్థి శారీరకంగా బలహీనంగా ఉండటాన్ని గుర్తించి.. అతడి పోషణ కోసం నెలకు రూ.5 వేలు చొప్పున తన సొంత డబ్బుల్ని ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తన జేబులోని రూ.5 వేలు అందజేసి.. చదువుకోవటానికి వీలుగా కుర్చీ.. రైటింగ్ ప్యాడ్.. పుస్తకాలు.. పెన్నులు అందించారు. ఇలాంటి మంచి మనసులు పడే కష్టం సమాజ రూపురేఖల్ని మారుస్తుందని చెప్పక తప్పదు. ఈ తరహాలో మిగిలిన కలెక్టర్లు పని చేస్తే మార్పు ఆటోమేటిక్ గా రాకుండా ఉంటుందా?

# మంత్రి అనుచరుల అల్టిమేటం తగ్గేదేలే అంటూ రైతులు కీలక నిర్ణయం!

**అమరావతి :** ఓ వ్యక్తి నాయకుడు అయినా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి మంత్రి అయినా దానికి కారణం ఓట్లేసిన ప్రజలే అనే విషయం చాలామంది నాయకులతో పాటు వారి అనుచరులు మరిచిపోతుంటారని చెబుతుంటారు.ఓ వ్యక్తి నాయకుడు అయినా, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి మంత్రి అయినా దానికి కారణం ఓట్లేసిన ప్రజలే అనే విషయం చాలామంది నాయకులతో పాటు వారి అనుచరులు మరిచిపోతుంటారని చెబుతుంటారు. అధికారం ఐదేళ్లే.. ప్రజలు నూరేళ్లు అని అంటుంటారు. ఈ క్రమంలో తాజాగా రైతుల అవసరాన్ని అర్థం చేసుకోకుండా ఓ మంత్రి అనుచరులు చేసిన హడావిడి ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది!అవును... శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం పరిధి యోగి వేమన డ్యాం కుడి కాలువకు నీరు విడుదల చేయాలని ఆయుకట్టు రైతులు సుమారు గత నెల రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారట. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు స్పందించిన అధికారులు.. సాగునీటి సంఘం ఛైర్మన్ తో కలిసి



గురువారం నీరు విడుదల చేయడానికి ఉదయం డ్యాం వద్దకు చేరుకున్నారు.ఇప్పుడే అసలు కథ మొదలైంది. ఇలా అధికారులు, సాగునీటి సంఘం ఛైర్మన్ తో కలిసి రైతులంతా నీరు విడుదల చేయించుకుంటున్నారనే విషయం మంత్రి సత్యకుమార్ అనుచరులకు తెలిసిందంట. దీంతో.. ఆయన ముఖ్య అనుచరుడిగా పేరున్న బీజేపీ నేత ఒకరు నేరుగా ఇరిగేషన్ జేఈకి ఫోన్ చేసి.. మంత్రి లేని సమయంలో నీరు ఎలా విడుదల చేస్తారంటూ కాస్త గట్టిగానే మాట్లాడినట్లు చెబుతున్నారు.దీంతో... నీరు విడుదల చేయడానికి జేఈ నిరాకరించారు. ఈ సమయంలో డ్యాం వద్దకు చేరుకున్నారు ఇరిగేషన్ ఎస్.ఈ. ఈ సమయంలో మంత్రి సత్యకుమార్ కు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించగా ఎవరూ అందు బాటులోకి రాలేదని తెలుస్తోంది. మరోపక్క రైతులు తమ పరిస్థితిని అధికారులకు వివరించే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా.. కాలువకు నీరు విడుదల కాకపోతే పంటలు ఎండి పోతాయని వాపోయారు.అయినప్పటికీ.. మంత్రి అనుచరుల హుకుం మేరకో ఏమో కానీ అధికారులు చేతులెత్తేసిన పరిస్థితి! ఉదయం 8 గంటలకు అన్న కార్యక్రమం కాస్త మధ్యాహ్నం 2 అవుతున్నా జరగలేదు. ఈ సమయంలో రైతులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా.. 2 గంటల సమయంలో రైతులే గేట్లు ఎత్తి, కాలువకు నీరు విడుదల చేసుకున్నారు. దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది.

# మదనపల్లె దస్త్రాల దహనం కేసు... ఎటు చూసినా పెద్దిరెడ్డితోనే కనెక్షన్?



**అమరావతి :** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో గత ఏడాది జూలై 21న జరిగిన రెవెన్యూ దస్త్రాల దహనం ఘటనకు కారకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డే అనే చర్చ బలంగా జరిగిన సంగతి తెలిసిందే.మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో గత ఏడాది జూలై 21న జరిగిన రెవెన్యూ దస్త్రాల దహనం ఘటనకు కారకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డే అనే చర్చ బలంగా జరిగిన సంగతి తెలిసిందే. ప్రధానంగా ఈ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఫ్రీ హోల్డ్, డీపట్టా భూముల అక్రమ క్రమబద్ధీకరణకు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేసేందుకు ఈ పనికి పూనుకున్నారనే చర్చ బలంగా వినిపిస్తుందని చెబుతున్నారు.ఈ విషయంలో ప్రధానంగా పెద్దిరెడ్డితో పాటు ఆయన పీఏ ముని తుకారాం, సన్నిహిత అనుచరుడు మాధవరెడ్డిలు.. రెవెన్యూ డిపార్ట్ మెంట్ సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజను పురికొల్పి ఈ కార్యక్రమానికి తెరలేపినట్లు దర్యాప్తులో తేలిందని అంటున్నారు. ముని తుకారాం, మాధవరెడ్డి మరికొంతమందితో కలిసి ఈ కుట్రకు పాల్పడినట్లు వెల్లడైందని అంటున్నారు.

దీని వెనుక పెద్దిరెడ్డి ఆదేశాలు, అండదండలే కారణం అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన గౌతం తేజ రిమాండ్ రిపోర్టులో పలుచోట్ల పెద్దిరెడ్డి పేరుండగా.. ఈ కేసులో నాలుగో నిందితుడైన ఆయన పీఏ ముని తుకారాం గతేడాది జూలైలో అమెరికాకు వెళ్లిపోయిన పరిస్థితి.ఈ కేసులో ఇలా ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న ముని తుకారాంలను అదుపులోకి తీసుకుని విచారిస్తేనే అంతిమ లబ్ధిదారు ఎవరు.. ఎవరికి లబ్ధి చేకూర్చడానికి ఈ పనికి పూనుకున్నారు అనే విషయాలు స్పష్టమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే అరెస్టైన గౌతం తేజ – మాధవరెడ్డి మధ్య ఘటన జరిగిన తర్వాత 10 రోజుల్లో 7 సార్లు 510 నిమిషాల పాటు ఫోన్ లో మాట్లాడుకున్నారనేది ఇక్కడ కీలక అంశం అని అంటున్నారు!ఇదే సమయంలో మాధవరెడ్డి – పెద్దిరెడ్డి మధ్య 52 ఫోన్ కాల్స్ ఉండగా.. మాధవరెడ్డి – ముని తుకారాం మధ్య 331 ఫోన్ కాల్స్ నడిచినట్లు చెబుతున్నారు.

ఇక ప్రధానంగా... నాడు వైసీపీ సర్కార్ జీవో నెంబర్ 596 విడుదల చేయగా.. దాని ప్రకారం మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 48,360.12 ఎకరాల భూమిని ఫ్రీ హోల్డ్ చేయగా.. అందులో 22.523.50 ఎకరాల భూమి నిబంధనలూ ఉల్లంఘించి అక్రమంగా ఫ్రీ హోల్డ్ చేసిందే అనేది ప్రధాన ఆరోపణగా చెబుతున్నారు. పైగా.. ఇదంతా ఆర్డీవో మురళి హయాంలోనే జరిగిందని అంటున్నారు.అయితే... ఇందులో నిషేధిత జాబితలోని 14 వేల ఎకరాల భూములను మాధవరెడ్డి, పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, ఇతర రాజకీయ నాయకుల ఆదేశాల మేరకు వారి వారి బినామీల పేరిట ఆర్డీవో మురళి వీటిని రెగ్యులరైజ్ చేశారని అంటున్నారు. ఈ నేపథ్యంలో... ఈ వ్యవహారంలో అంతిమ ఆసక్తిగా మారింది.

# చంద్రయాన్ -4 ప్రయోగం ఎలా ఉంటుందంటే?

**హైదరాబాద్ :**చంద్రయాన్ 4 మిషన్ ను 2027లో చేపట్టనున్నట్లుగా చెప్పిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. ఈ మిషన్ లో భాగంగా ఏమేం చేస్తారన్న వివరాల్ని తెలియజేశారు.'చంద్రయాన్' సిరీస్ లో భాగంగా ఇప్పటికే తీపిచ దులను చవి చూసిన భారత్.. ఇందులో భాగంగా చంద్రయాన్ 4కు సిద్ధమవుతోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన చంద్రయాత్ర.. ఈ చంద్రయాన్ సిరీస్ లో నాలుగోది. ఈ ప్రయోగానికి సంబంధించిన కీలక సమాచారం తాజాగా బయటకు వచ్చింది. చంద్రయాన్ 4 మిషన్ ను 2027లో చేపట్టనున్నట్లుగా చెప్పిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. ఈ మిషన్ లో భాగంగా ఏమేం చేస్తారన్న వివరాల్ని తెలియజేశారు.మిషన్ లో భాగంగా రెండు వేర్వేరు ప్రయోగాలు ఉంటాయని.. ఎల్ వీఎం 3 రాకెట్ ద్వారా ఐదు రకాల టెక్నాలజీ వస్తు సామాగ్రిని కక్ష్యలోకి పంపుతారని పేర్కొన్నారు. వాటిని అక్కడే అసెంబుల్ చేయిస్తారన్న ఆయన.. ఈ ప్రయోగ లక్ష్యం చంద్రుడి నుంచి భూమికి రాళ్ల నమూనాల్ని తీసుకురావటమేనని పేర్కొన్నారు. ఈ చంద్రయాన్ 4 మిషన్ లో భాగంగా హెవీ లిఫ్ట్ ఎల్ వీఎం3 రాకెట్ ను రెండుసార్లు అయినా ప్రయోగిస్తామన్న ఆయన.. "ఈ రాకెట్ ద్వారా 5



కంపోనెంట్స్ ను స్పేస్ లోకి తీసుకెళ్లటం.. కక్ష్యలోకి వాటిని అసెంబుల్ చేస్తాం" అని పేర్కొన్నారు.ఈ ప్రయోగంలో అంతిమంగా చంద్రుడి ఉపరితలం నుంచి రాళ్ల నమూనాల్ని సేకరించి భూమికి తీసుకురావాలన్నదే మిషన్ లక్ష్యంగా పేర్కొన్నారు. చంద్రయాన్ 4 ప్రయోగ వివరాల్ని వెల్లడించిన వేళలోనే.. మరో ఆసక్తికర ప్రయోగ వివరాల్ని వెల్లడించారు. గగన్ యాన్ మిషన్ ను వచ్చే ఏడాది చేపడతామన్న ఆయన.. ఆ మిషన్ లో భాగంగా భారత వ్యోమగాములను భూమి అత్యల్ప కక్ష్యకు పంపి.. వారిని తిరిగి సురక్షితంగా తీసుకురావటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ రెండు ప్రయోగాలతో పాటు వచ్చే ఏడాది సముద్రయాన్ ప్రయోగాన్ని చేపట్టనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ మిషన్ లో భాగంగా ముగ్గురు సైంటిస్టులను సబ్ మెరైన్ లో 6వేల మీటర్ల లోతుకు తీసుకొని వెళ్లి.. సముద్రపు అత్యల్ప ఉపరితలాన్ని అన్వేషిస్తారని పేర్కొన్నారు. చంద్రయాన్ మిషన్ కు సంబంధించి ఇప్పటివరకు మూడు ప్రయోగాలుజరపగా.. మొదటి.. మూడోది విజయవంతం కాగా.. రెండోది మాత్రం ఫెయిల్ అయ్యింది. చంద్రయాన్ 3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన తొలి దేశంగా అవతరించింది. ఈ ప్రయోగం ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువాన్ని అధ్యయనం చేయటం.. ఆ ప్రాంతం ఉపరితలం.. ప్లాస్మాపై స్టడీ చేశారు. చంద్రుడి నేల మీది ప్రకంపనల్ని కూడా నమోదు చేశారు.

ఇక్కడే ఒక అనుమానం రావొచ్చు. ఇప్పటికే చంద్రుడి మీద నమోనాల్ని అమెరికాకు చెందిన అపోలో.. రష్యాకు చెందిన లూనా మిషన్ తీసుకొచ్చినప్పుడు.. ఈ ప్రయోగం ప్రత్యేకత ఏమిటన్న సందేహం కలగొచ్చు. అయితే.. ఈ ప్రయోగాలన్ని చంద్రుడిలోని ఒకే ప్రాంతానికి చెప్పాలి.

# అమెరికా టు భారత్... ఆ 104 మందిలో ఒకరు ఇంటర్ పోల్ వాంటెడ్



**అమెరికా :**అమెరికాలో అక్రమంగా ఉంటున్న వలస దారులు 104 మందిని భారత్ కు పంపించిన వేళ.. వారిలో ఓ వ్యక్తి ఇంటర్ పోల్ నేరగాళ్ల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.అక్రమ వలస దారులపై ఉక్కుపాదం మోపుతున్న డొనాల్డ్ ట్రంప్ సర్కార్.. వారందరినీ ఎవరి దేశానికి వారిని పంపించేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొలివిడతలో భాగంగా.. 104 మంది భారతీయ అక్రమ వలసదారులను అమెరికా నుంచి సీ-17 విమానంలో భారత్ కు పంపించేశారు. వీరంతా బుధవారం అమృత్ సర్ కి చేరుకున్నారు.దీంతో... ఎయిర్ పోర్ట్ లో దిగిన అనంతరం భారత్ అధికారులు ఈ అక్రమ వలసదరుల డాక్యుమెంట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సమయంలో.. వారిలో ఎలాంటి నేర చరిత్ర లేనివారిని రెగ్యులర్ చెక్కింగ్స్ అనంతరం వారి వారి సొంత ప్రాంతాలకు పంపించేస్తున్నారు. వారితో ఎలాంటి సమస్యా లేదని అంటున్నారు.అయితే... అమెరికా నుంచి అక్రమ వలసదారులజాబితాలో వచ్చినవారిలో కొంతమందిపై నేరారోపణలు ఉన్నాయని, కేసులు ఎదుర్కొంటున్నవారు ఉన్నారని అంటున్నారు. వారిని మాత్రం తదుపరి చర్యల కోసం ఓ డిటెన్షన్ సెంటర్ కు తరలిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ఆ జాబితాలో ఇంటర్ పోల్ వాంటెడ్ ఒకరున్నారని అంటున్నారు.అవును... అమెరికాలో అక్రమంగా ఉంటున్న వలస దారులు 104 మందిని భారత్ కు పంపించిన వేళ.. వారిలో ఓ వ్యక్తి ఇంటర్ పోల్ నేరగాళ్ల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి! ఈ వ్యవహారంపై స్థానిక దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టినట్లు చెబుతున్నారు.ఆ ఇంటర్ పోల్ వాంటెడ్ క్రిమినల్ రికార్డులను పరిశీలించగా.. అతడిపై ఇటలీలో కేసు నమోదైనట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో.. సదరు వలసదరుడిపై తదుపరి చర్యలు ఎలా ఉండాలి అనే అంశాన్ని దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ విషయం అసక్తిగా మారింది.

# కొట్టు-కొట్టు కొబ్బరికాయ.. వీసా దేవుళ్లకు ఫుల్లు డిమండ్!

**అమెరికా :**ఇతరదేశాలకు వెళ్లేవారు.. ముఖ్యంగా అమెరికాకు వెళ్లేవారు.. వీసాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా.. ఈ ఆలయాలలోని దేవుళ్లకు మొక్కుతారు.





దేశవ్యాప్తంగా వీసా దేవుళ్లుగా ప్రసిద్ధి చెందిన.. ప్రచారంలో ఉన్న దేవుళ్లకు భారీ గొప్ప డిమాండ్ పెరిగిపో యింది. ఆయా ఆలయాలకు నిన్న మొన్నటి వరకు పెద్ద రద్దీ లేకపోయినా.. ఇప్పుడు వీఐపీ దర్శనం దక్కించుకోవడం కూడా.. కష్టసాధ్యంగా మారిందట. తెలంగాణ, గుజరాత్, పంజాబ్, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాల్లోని కొన్ని ఆలయాలు వీసాలకు ప్రసిద్ధి. అంటే.. ఇతరదేశాలకు వెళ్లేవారు.. ముఖ్యంగా అమెరికాకు వెళ్లేవారు.. వీసాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా.. ఈ ఆలయాలలోని దేవుళ్లకు మొక్కుతారు.

అలా మొక్కుకోగానే.. ఇలా వీసా లభిస్తుందనే ప్రగాఢ నమ్మకం కూడా భక్తులకు ఉంది. అయితే.. ఇది సర్వసాధారణమే కదా.. ఇప్పుడు ఎందుకు ఇంత డిమాండ్ అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రస్తుతం అమెరికా వెళ్లాలనుకునేవారికి కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకట్ట వేస్తున్నారు. వీసాల విషయంలో కొత్త నిబంధనలు పెట్టి.. కొత్తగా ఎంట్రీ ఇచ్చేవారిని కట్టడి చేస్తున్నారు. దీంతో వీసాలు లభిస్తాయో లేదో.. అనే బెంగ అగ్రరాజ్యంపై ఆశలు పెట్టుకున్న వారిని వేధిస్తోంది.దీంతో దేశవ్యాప్తంగా గత వారం నుంచి ఆయా వీసా దేవుళ్ల ఆలయాల్లో ప్రత్యేక పూజల టికెట్లు హాట్ కేకుల్లో ఆన్‌లైన్‌లో బుక్ అవుతున్నాయి. ఒకప్పుడు ఆలయంలోనే కొనుగోలు చేసే ప్రత్యేక పూజల టికెట్లను ప్రస్తుత రద్దీ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారట. దీంతో టీటీడీ కన్నా ఎక్కువగా క్షణాల్లో నే ఈ టికెట్లు కూడా బుక్ అవుతున్నాయని సదరు ఆలయాల అధికారులు చెబుతున్నారు. ఇక, సాధారణ భక్తుల క్యూలు నాలుగింతలు పెరిగిపోయాయని అంటున్నారు. పనిలో పనిగా భక్తుల రద్దీ పెరగడంతో ఆలయాలకు వచ్చే ఆదాయం కూడా ఐదింతలు పెరిగిందని చెబుతున్నారు.

# లారీని ఢీకొన్న కారు ఇద్దరు దుర్మరణం



**సిద్దిపేట జిల్లా :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ రింగ్‌రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు సమీపంలో రాజీవ్ రహదారిపై అతివేగంగా దూసుకొచ్చిన కారు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది.దీంతో కారులో ప్ర యాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెం దారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయప డ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.కారు గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకున్నదని పోలీసులు తెలిపారు. మృతులను గోదావరిఖనికి చెందిన దినేశ్ (28), లింగం (48)గా గుర్తించారు. డ్రైవర్ ప్రణయ్‌కి తీవ్రంగా గాయాలయ్యాయని, అతడిని చికిత్స నిమిత్తం గజ్వేల్ దావాఖానకు తరలించామన్నారు. ప్రమాదం ధాటికి కారు ముందుకుభాగం నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్ లాకింగ్ పనులు 30 రైళ్లు రద్దు

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసారు. మరి కొన్ని దారి మళ్లిం చారు. ఈ నెల 10 నుంచి 20 వరకు 30 రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం సమీపంలో టెక్నికల్ పనుల నిర్వహణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. కాజీపేట-డోర్నకల్,డోర్నకల్-విజయవాడ మార్గంలో రైళ్లను రద్దు చేసారు. మొత్తం11



రోజుల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని.. మరి కొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తాయని పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల్లో కీలక రూట్ లో 11 రోజుల పాటు పలు ప్రధాన రైళ్ల నిర్వహణలో మార్పు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఇంటర్ లాకింగ్ పనుల నేపథ్యంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు 30 రైళ్ల రద్దు, దారి మళ్లింపు, ఆలస్యంగా నడుస్తాయని అధికారులు వెల్లడిం చారు.గోల్కొండ,భాగ్యనగర్, శాతవాహన సహా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను 11 రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మరో 9 రైళ్లను దారి మళ్లించగా నాలుగు రైళ్లు గంట నుంచి గంట న్నార వరకు ఆలస్యంగా నడవనున్నాయి.

సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్ 11 నుంచి 21 వరకు రద్దు చేసారు.అదే విధంగా సికింద్రాబాద్ -సిర్పూర్ కాగజ్‌నగర్ రైలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఇక, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ని ఈ నెల 10 నుంచి 21 వరకు రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేసారు. గుంటూరు -సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ని 10,11,15,18,19,20 తేదీల్లో రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.విజయవాడ-సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్ 11,14, 16,18,19,20 తేదీల్లో రద్దు చేసారు. సికింద్రాబాద్- విశాఖ పట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుని కూడా 19,20 తేదీల్లో 75 నిమిషాలు ఆలస్యంగా నడవనుంది.దీంతో పాటుగా ఆదిలాబాద్ -తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ 9,11,14, 18,19 తేదీల్లో గంటన్నర పాటు ఆలస్యంగా నడవనున్నట్లు అధికారులు తెలిపారు.అదే విధంగా విజయవాడ -నూజీవీడు మధ్య పనుల కోసం ఆరు రైళ్లను రద్దు చేసారు. రాజమహేంద్ర వరం విజయవాడ, కాకినాడ విజయవాడ రైళ్లను ఈ నెల 8న తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 7,8 తేదీల్లో ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వెల్లడించారు.

# వైసీపీకి కలసిరాని నానీలు !



**క్రిష్ణా జిల్లా :** వైసీపీలో ఒకనాడు అంతా నానీల మయం. ఎటు చూసినా నానీలే. ఏకంగా ముగ్గురు నానీలను తీసుకుని వచ్చి మంత్రులుగా చేశారు వైఎస్ జగన్.

వైసీపీలో ఒకనాడు అంతా నానీల మయం. ఎటు చూసినా నానీలే. ఏకంగా ముగ్గురు నానీలను తీసుకుని వచ్చి మంత్రులుగా చేశారు వైఎస్ జగన్. అది కూడా తొలి విడతలోనే వారికి చాన్స్ దక్కింది. దాదాపుగా మూడేళ్ళ పాటు వారు అధికారంలో కొనసాగారు. ఇందులో ఇద్దరు నానీలు అయితే ఫైర్ బ్రాండ్స్ గా ముద్ర పడ్డారు. ఈ నానీల త్రయం వైసీపీకి ఒకనాడు ప్లస్ పాయింట్ గా ఉండేది.

ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో కొడాలి నాని బిగ్ వాయిస్ గా వైసీపీకి నిలిచారు. ఆయన మీడియా ముందుకు వచ్చారు అంటే విపక్షాన్ని తనదైన మాటలతో చీల్చి చెండాడేవారు. ఆయన నోటి దూకుడు విమర్శలకు తావు ఇచ్చినా ఆయన మాత్రం ఎక్కడా తగ్గేవారు కాదు, జగన్ మీద ఈగ వాలనీయకుండా చూసుకునేవారు. ఎంతటి వారు అవతల ఉన్నా ఈజీగా కామెంట్స్ చేసేవారు.అలా వైసీపీ క్యాడర్ కి ఆయన పవర్ లో ఉన్నపుడు ఎంతో పవర్ ఫుల్ గా ఒక పెద్ద పొలిటికల్ ఎసెట్ గా నిలిచేవారు. ఇక అదే జిల్లాకు చెందిన పేర్ని నాని వెటకారం తో విపక్షాల మీద విరుచుకుని పడే తీరు వేరే లెవెల్ అన్నట్లుగా ఉండేది. ఆయన చంద్రబాబు పవన్ ల మీద చేసే సెటైరికల్ కామెంట్స్ అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.డైలాగ్ వార్ అంటే పేర్ని నానే వైసీపీ నుంచి మొదట కనిపించేవారు. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఆళ్ళ నాని ఉప ముఖ్యమంత్రిగా చేశారు. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వైసీపీకి వీర విధేయుడిగా ఉండేవారు. ఆయన కూడా పార్టీకి ఆ ప్రాంతంలో బలంగా ఉంటూ వచ్చారు. ఈ ముగ్గురూ నానీలు చాలదన్నట్లుగా 2024 ఎన్నికల ముందు విజయవాడ ఎంపీ కేశినేని నాని కూడా వైసీపీలో చేరిపోయారు. దాంతో నానీలు అంతా ఒక్క చోటనే చేరారు అన్న కామెంట్స్ సరదాగా వినిపించాయి.వీరిలో పేర్ని నాని తప్ప అంతా 2024 ఎన్నికల్లో పోటీ చేశారు ఓడారు, పేర్ని నాని తనయుడు పోటీకి దిగి ఓటమి పాలు అయ్యారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఓడిన వెంటనే నాకొద్దీ రాజకీయాలు అని కేశినేని నాని స్వస్తి పలికేసారు. ఇక ఆయన తరువాత ఆళ్ళ నాని అదే బాటలో నడిచారు వైసీపీకి దూరంగా ఉంటానని షాక్ ఇచ్చారు.

ఫైర్ బ్రాండ్ గా పేరు పడిన కొడాలి నాని అయితే అయిపూజా లేకుండా పోయారు. ఏపీలో వైసీపీ ఓడి ఎనిమిది నెలలు గడిచాయి కొడాలి నాని ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియడం లేదు. పేర్ని నాని మాత్రం ఇటీవల కాలం వరకూ మీడియా ముందుకు వచ్చి వైసీపీని కాసుకునేవారు అయితే ఆయన కుటుంబం మీద కేసులు పడడంతో ఆయన కూడా ఫుల్ సైలెంట్ అయ్యారు

ఈ మొత్తం పరిణామాలను చూస్తే కనుక వైసీపీ విపక్షంలో ఉన్న వేళ నానీలు మొత్తం కలసి రాకుండా పోయారు అన్న చర్చ సాగుతోంది. వీరంతా జగన్ కి అత్యంత సన్నిహితులుగా మెలిగేవారు. మీడియా ముందుకు వచ్చి జగన్ మీద విమర్శలు చేసే ప్రత్యర్ధులను గట్టిగా ఎదుర్కొనేవారు. ఇపుడు చూస్తే జగన్ లండన్ లో ఉంటే వైసీపీ నుంచి మాట్లాడేందుకు పెద్దగా వాయిస్ ఏదీ లేకుండా పోయింది.

మళ్ళీ జగనే మీడియా ముందుకు వచ్చి మాట్లాడేంతవరకూ వైసీపీ గురించి వినే చాన్స్ కూడా క్యాడర్ కి లేకుండా పోయిదంటే నానీలూ ఎక్కడున్నారయ్యా అని అంతా అనుకునే పరిస్థితి అంటున్నారు. చూడాలి మరి ఫ్యూచర్ లో అయినా వీరిలో ఎవరైనా తిరిగి వైసీపీ తరఫున పెద్ద గొంతు చేస్తారేమో.

# ఏపీలో మూకుమ్మడి ఉప ఎన్నికలు... స్కెచ్ గీస్తోంది ఎవరు ?



**అమరావతి :** ఏపీలో మూకుమ్మడి ఉప ఎన్నికలు వచ్చి పడతాయా అన్న చర్చ అయితే సాగుతోంది. ఎందుకంటే తాజాగా వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మీడియా మీటింగులో చేసిన సంచలన వ్యాఖ్యలు చూస్తే ఈ దిశగానే అంతా ఆలోచిస్తున్నారు. వైసీపీ అసెంబ్లీని బహిష్కరించలేదని, తాము ప్రతిపక్ష హోదా కోసం కోర్టుకు వెళ్ళామని కోర్టుకు స్పీకర్ ఆఫీస్ జవాబు చెప్పాల్సి ఉందని అన్నారు. అంటే బంతి తమ వద్ద లేదని ఆయన క్లారిటీగా చెప్పారు.పైగా ఒక సాధారణ ఎమ్మెల్యేగా తనకు టైం ఇస్తే ఏపీ సమస్యలను ఎలా ప్రస్తావిస్తాను అని ప్రశ్నించారు. తమ పార్టీని విపక్షంగా గుర్తించాలని మరోసారి డిమాండ్ చేశారు. అయితే అది జరగని పని అని అర్థమవుతున్న విషయం.ఇటీవలనే ఉప సభాపతి రఘురామ క్రిష్ణం రాజు అసెంబ్లీ నిబంధలను మీడియా ముఖంగా వినిపించారు. ఒక సభ్యుడు అరవై రోజుల కంటే ఎక్కువ రోజులు సభకు దూరంగా ఉంటే ఆటోమేటిక్ గా అతని సభ్యత్వం రద్దు అవుతుందని రఘురామ చెప్పారు. పులివెందులకు ఉప ఎన్నికలు రావచ్చు అని కూడా చెప్పారు.అందువల్ల అసెంబ్లీకి వచ్చి జగన్ సహా వైసీపీ సభ్యులు తమ మనోగతం వినిపించాలని ఆయన కోరారు. అంటే అసెంబ్లీకి రాకపోతే ఎవరి ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారం ఎమ్మెల్యేలు తమ సభ్యత్వం కోల్పోతారని ఉప సభాపతి చెప్పినట్లు అయింది. ఒక విధంగా ఇది వైసీపీలో కలవరం రేపాల్సిన విషయమే.కానీ దానిని జగన్ మీడియా ముఖంగా తిప్పికొట్టారు. మేము క్లారిటీగానే ఉన్నామని ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అన్నారు. దీంతో పీట ముడి బిగుసుకున్నట్లు అయింది. ఈ నెల 24 నుంచి మొదలు కాబోతున్న బడ్జెట్ సమావేశాలకు జగన్ హాజరవుతారని ఇటీవల కాలంలో ప్రచారం సాగింది. అయితే అదంతా ఉత్త పుకారు మాత్రమే అని జగన్ మాటలతో తేటతెల్లమైంది.దాంతో అటు టీడీపీ కూటమి నేతలు కొందరు పులివెందులకు ఉప ఎన్నికలు అని అంటున్నారు. ఇటు చూస్తే సభకు హాజరయ్యేందుకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని వైసీపీ పట్టుబడుతోంది. ఇపుడు బంతి తిరిగి కూటమి వైపు వెళ్ళింది. మరి కూటమి ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో ఏమి ఆలోచిస్తున్నారు అన్నది కూడా చూడాల్సి ఉంది.ఏపీలో కేవలం 11 సీట్లు తప్ప అన్నీ కూటమి చేతిలో ఉన్నాయి. దాంతో పాటు ఎన్నడూ లేని విధంగా బలంగా కూటమి ఉంది. మరి పక్కాగా వ్యూహరచన చేస్తే కనుక ఏపీలో వైసీపీ ఎమ్మెల్యేల సభ్యత్వాలు మొత్తం ఒక్క దెబ్బకు రద్దు అవుతాయి. ఆరు నెలలు తిరగకుండా ఉప ఎన్నికలు వచ్చి పడతాయి.గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో దాదాపుగా 58 శాతం ఓటు షేరుని దక్కించింది 95 స్ట్రైకింగ్ రేటుతో సీట్లు కొల్లగొట్టిన కూటమికి ఉప ఎన్నికలు నల్లేరు మీద నడకగా ఉంటాయని నమ్మకం కుదిరితే తప్పకుండా ఎన్నికల నగరా మోగి తీరుతుంది అని అంటున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఏపీలో కూటమికి కొండంత అండగా ఉంది. దాంతో వైసీపీని ఏపీలో రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తీయాలని అనుకుంటే ఇదే సరైన అదను అని భావిస్తే మాత్రం ఉప ఎన్నికలకు సమరం సిద్ధమైనట్లే అంటున్నారు. అయితే ఉప ఎన్నికలు వస్తే తమకే లాభమని వైసీపీ ఆలోచిస్తోందా అన్న చర్చ కూడా ఉంది. ఎందుకంటే మీడియా సమావేశంలో మాట్లాడిన జగన్ జమిలి ఎన్నికల మీద కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలు తొందరగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.మరి దాని కంటే ముందు ఉప ఎన్నికలు వస్తే కూటమి ప్రభుత్వం మీద ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను సొమ్ము చేసుకోవచ్చు అన్న ఆలోచన ఏమైనా ఉందా అన్నది కూడా చర్చ సాగుతోంది. అయితే ఉప ఎన్నికలు అంటూ వస్తే ఎవరికీ అంతా ఈజీ కాదనే అంటున్నారు. అందుకే రెండు వైపుల నుంచి కూడా గంభీరమైన మాటలే వినవస్తునాయని చెబుతున్నారు.

# శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు స్పెషల్ బస్సులు, ప్యాకేజీ



**శ్రీశైలం:** మహాశివరాత్రికి శ్రీశైలం సిద్ధం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది.ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మో త్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు.నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారు జామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు ఉంటుంది.

# మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం..



మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. సెక్టార్-18 శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో అక్కడ ఏర్పాటు చేసిన పలు టెంట్లు కాలిపోయాయి. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది.వరుస ప్రమాదాలు.. టెన్షన్ టెన్షన్!కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోరుతున్నారు.

## వైఎస్ జగన్ కు విజయసాయి రెడ్డి కౌంటర్



**అమరావతి :** ఏపీలో తాజాగా రాజ్యసభ ఎంపీ పదవిని పదవిని వదిలేసి, రాజకీయాలకే గుడ్ బై చెప్పేసిన వైసీపీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి ఇంకా వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. వైసీపీకి ఆయన గుడ్ బై చెప్పేయడంపై నిన్న పార్టీ అధినేత జగన్ చేసిన కామెంట్స్ ఆయన్ను తిరిగి నిద్రలేపాయి. జగన్ కామెంట్స్ కు ఇవాళ ఆయన ఎక్స్ లో ఘాటు కౌంటర్ ఇచ్చారు. ముఖ్యంగా తన క్యారెక్టర్ పై జగన్ చేసిన కామెంట్స్ కు సాయిరెడ్డి ఇచ్చిన రిప్లై చర్చనీయాంశమవుతోంది.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. "నేను వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని. అందుకే ఎవరికీ, ఎలాంటి ప్రలోభాలకీ లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువులోనూ లేదు. అందుకే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని, రాజకీయాలను వదులుకున్నా" అని పేర్కొన్నారు.

## ఆగని హైడ్రా దూకుడు.. ఏకంగా ఎయిర్ పోర్టు దగ్గరే..



**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్ అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది.సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు.చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తోన్న టిప్పర్లు సీజ్..కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్ వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు.అలాగే కూకట్ పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టరేట్‌లో బయోమెట్రిక్



**హైదరాబాద్:** మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చింది. కలెక్టరేట్ కార్యాలయాన్ని తూంకుంట మున్సిపల్ అంతాయపల్లిలో జీప్లస్ టూ అంతస్తులో 86 గదుల్లో ఏర్పాటు చేశారు. కలెక్టర్‌తోపాటు ఇద్దరు అదనపు కలెక్టర్‌లు, డీఎంహెచ్‌వో, డీఆర్వో, డీఆర్డీవో, డీపీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు దాదాపు 400 మంది విధులు నిర్వహిస్తున్నారు.కలెక్టరేట్‌లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆరు నెలల క్రితమే కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో కలెక్టరేట్ ఏవో చర్యలు చేపట్టారు. బయోమెట్రిక్ విధానం ద్వారా ఉద్యోగుల హాజరు శాతాన్ని మెరుగు పర్చడంతోపాటు విధుల నిర్వహణ సక్రమంగా సాగుతుందనేది అధికారుల ఆలోచన. అధికారులు, సిబ్బంది రోజు ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి చేరుకుని సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. మధ్యలో అధికారులు ఫీల్డ్‌కు వెళ్లాల్సి వస్తే కార్యాలయం నుంచి వెళ్లే సమయం,వచ్చే సమయం కూడా బయోమెట్రిక్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. కలెక్టరేట్ నాలుగు చోట్ల బయోమెట్రిక్ మెషీన్లను ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. ఈమేరకు కలెక్టరేట్‌లో పనిచేస్తున్న వివిధ శాఖల ఉద్యోగుల వివరాలను బయోమెట్రిక్ యంత్రాల్లో నమోదు చేశారు. అన్ని చర్యలు తీసుకున్న అధికారులు బయోమెట్రిక్ విధానం ప్రారంభానికి ఆరు నెలలుగా ప్రయతిస్తున్నా, సాంకేతిక కారణాలతో ఆలస్యమవుతూ వచ్చింది. ఎట్టకేలకు బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేశారు.

## మీ బిల్డింగ్‌ను ముందే చూడొచ్చు..

**హైదరాబాద్ సిటీ:** భవన నిర్మాణ అనుమతులతో పాటు ప్లాన్ వివరాలు పందుపరిస్తే.. మీ భవనం ఎలా ఉండబోతుందో కళ్లముందు కనిపిస్తుంది. రోడ్డు, సెట్‌బ్యాక్, మెట్లు, లిఫ్ట్, గదులు.. ఇలా అన్నింటినీ డిజిటల్‌గా వీక్షించవచ్చు. ఇందుకోసం త్వరలోనే ఆగ్మెంటెడ్ రియాల్టీ టెక్నాలజీని ప్రభుత్వం తీసుకురాబోతోంది. ఇప్పటి వరకు ప్రైవేట్ రంగానికే పరిమితమైన ఈ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం 'బిల్డ్ నౌ' ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను పరిచయం చేయనున్నారు. ఈ మేరకు అధికారులు కార్యాచరణను రూపొందించారు. సాధారణంగా భవన నిర్మాణ అనుమతులు వచ్చిన తర్వాత అందులో పేర్కొన్న నిబంధనల ఆధారంగా భవన నిర్మాణం చేస్తారు.అయితే తాజాగా బిల్డ్‌నౌ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో భవన అనుమతుల ప్లాన్ వివరాలు పొందుపరిస్తే ముందస్తుగానే నిర్మించే భవనాన్ని వీక్షించుకోవచ్చు. డిజిటల్‌గా వచ్చే చిత్రంలో భవనం, రోడ్డు, సెట్ బ్యాక్, మెట్లు, లిఫ్టు, గదులు, వాటి వెడల్పు ఇలా అన్నీ వివరాలు సమగ్రంగా ఉండనున్నాయి. మారుతున్న కాలానికనుగుణంగా భవన నిర్మాణ అనుమతుల్లో సాంకేతికతను జోడించారు.



పదేళ్లుగా సాగుతున్న ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతుల ప్రక్రియను మరింత సులభతరం చేసేవిధంగా ప్లానింగ్ విభాగం అధికారులు చర్యలు చేపట్టారు.దేశంలోనే తొలిసారిగా భవన నిర్మాణ అనుమతులు ఆన్‌లైన్‌లో జారీ చేసే ప్రక్రియను హెచ్ఎండీఏ చేపట్టారు. ప్రస్తుతం బిల్డ్‌నౌ అనే ఆన్‌లైన్ విధానాన్ని తీసుకొచ్చారు. ఇది రాష్ట్రంలో భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతుల ప్రక్రియను అత్యంత వేగవంతం చేయనుందని, రియల్ ఎస్టేట్ రంగానికి డిజిటల్ సామర్థ్యంలో కొత్త శకాన్ని తీసుకువస్తుందని ప్లానింగ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.గేజ్ ఛేంజర్‌గా నిలుస్తుంది..హెచ్ఎండీఏలో ప్లానింగ్ అధికారులు, ఉద్యోగులు, ఆర్కిటెక్ట్‌లకు బిల్డ్‌నౌ ప్లాట్‌ఫామ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎండీఏ డైరెక్టర్లు విద్యాధర్, రాజేంద్రప్రసాద్ నాయక్‌లు బిల్డ్‌నౌలో అగ్మెంటెడ్ రియాల్టీతో వీక్షించే విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. బిల్డ్‌నౌ ఏ వేగంతో పనిచేస్తుందో.. ఏ స్థాయిలో సమయాన్ని తగ్గిస్తుందో సాంకేతిక నిపుణులు వివరించారు. సాంకేతిక సమస్యలు లేకుండా అధునాతనంగా తీర్చిదిద్దామని, ఇదో గేజ్ ఛేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు ఇచ్చిన తర్వాత అగ్మెంటెడ్ రియాల్టీతో జోడిస్తామని, దీంతో వినియోగదారులు, అధికారులు అనుమతుల తర్వాత విజువల్స్‌ను రియాల్టీలో వీక్షించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బిల్డ్‌నౌ డిజిటల్ వేదిక త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర చీఫ్ డిమాండ్.. పంట రుణాలు మాఫీ చేయాలి



**చెన్నై:** రాష్ట్రంలోని రైతుల పంట రుణాలను మాఫీ చేసేందుకు డీఎంకే ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారంలో రావడానికి అలవిగాని హామీలతో ప్రజలను నమ్మించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీఎంకే... ఈ నాలుగేళ్ల పాలనలో హామీలను సక్రమంగా నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ఆయన మంత్రివర్గం ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని పక్కనబెట్టిం దన్నారు. శాంతిభద్రతలు క్షీణించాయని, మరోవైపు మాదకద్రవ్యాల వినియోగం పెరిగిపోయిందన్నారు. ముఖ్యంగా అత్యాచార ఘటనలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తొలి సంతకం రైతుల రుణ మాఫీపైనే అని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దీంతో ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా రైతు రుణమాఫీపై కమిటీ వేసి చిన్న, సన్నకార రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

# వ్యాన్ బోల్తా.. చెల్లాచెదురైన చేపలు



**చెన్నై:** వేలూరు జిల్లా అగరంచేరి చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో గురువారం ఉదయం చేపలలోడు వ్యాన్ టైర్ పంక్చరై బోల్తాపడింది. ఆ వ్యాన్‌నుంచి మేలిమి రకం చేపలన్నీ రోడ్డుపై పడటంతో వాటిని ఏరుకోవడానికి స్థానికులు పోటీపడ్డారు. నామక్కల్ జిల్లా పళ్ళిపాళయానికి చెందిన నటరాజన్(28) విజయవాడ నుంచి కృష్ణగిరి రెండు టన్నుల మేలిరకం చేపల పార్శిళ్లను వ్యాన్‌లో ఎక్కించుకుని బయలుదేరాడు. గురువారం ఉదయం ఆ వ్యాన్ వేలూరు జిల్లా పళ్ళికొండ సమీపం అగరంచేరి చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో వెళుతుండగా టైర్ పంక్చరైంది. దీంతో ఆ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు మధ్యలో బోల్తాపడింది. వ్యాన్‌లో థర్మాకోల్ పెట్టెల్లో ఉన్న మేలిరకం చేపలన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. స్థానికులు గమనించి వెంటనే తమ ఇళ్లకు వెళ్ళి సంచులు, స్టీల్ పాత్రలతో తిరిగొచ్చి రోడ్డుపై పడిన చేపలను జవురుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వెంటనే సోషల్ మీడియా(%వాశీషెఖుశ్రీ ఎవసఖు%)లో వెలువడటంతో పళ్ళికొండ పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్లారు. చేపలను ఏరుకుంటున్న స్థానికులను తరిమికొట్టారు. ఈ సంఘటన కారణంగా ఆ మార్గంలో గంటకు పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చిన యువతిపై కానిస్టేబుల్ అత్యాచారం..

**మేడ్చల్ :** బాధ్యతాయుతమైన ఉద్యోగం చేస్తూ ప్రజలకు అండగా ఉండాల్సిన ఓ పోలీస్.. కామంతో కళ్లు మూసుకుపోయి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఓ విషయమై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. తెలుగు స్టాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు బిగ్ షాక్ ..ఇక తట్ట బుట్టా సర్దుకోండి..! ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది.



ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులకు అస్వస్థత



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గ్రామంలోని సాంఘీక సంక్షేమ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులకు వాంతులు విరేచనాలు కావడంతో గమనించిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విద్యార్థులకు చికిత్స అందించారు. విద్యార్థులు గురువారం సాయంత్రం స్నాక్స్ సమయంలో గుడాలు తీసుకొని రాత్రి భోజనం చేసిన తరువాత నిద్రపోయామని తెల్లవారు జామున కడుపులో నొప్పి, వాంతులు, విరోచనాలు అవుతున్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలుపగా.. వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. గురుకుల పాఠశాలలో రీజనల్ కోఆర్డినేటర్ హరి సింగ్ పర్యవేక్షణ లోపం వల్లనే ఇలా జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# మహిళ పెట్రోల్ బాటిల్‌తో హల్ చల్




**హైదరాబాద్:** ఉప్పల్ చిలకానగర్ ఓ మహిళ పెట్రోల్ బాటిల్ హల్ చల్ చేసింది. కళ్యాణపురి వద్ద గత 20 ఏళ్లుగా ఆ మహిళ పాల కేంద్రాన్ని నడుపుతోంది. అయితే తమ షాపును జీహెచ్ఎంసీ అధికారులు అక్రమంగా కూల్చివేశారని ఆందోళన వ్యక్తం చేస్తోంది. పెట్రోల్ బాటిల్ పట్టుకుని జీహెచ్ఎంసీ వాహనాల ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన పాల కేంద్రాన్ని కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తోంది.

# కుండబద్దలు కొట్టిన కోమటిరెడ్డి అనిరుధ్ ఢిల్లీ అలర్ట్



**ఢిల్లీ :** తెలంగాణ కాంగ్రెస్ లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీలు సంచలనంగా మారాయి. ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ అలర్ట్ అయ్యారు. సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. పార్టీ వైఖరి స్పష్టం చేసారు. గీత దాటవద్దని హెచ్చరించారు. ఇదే సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి కీలక అంశాల ను ప్రస్తావించారు. తాము ఏం కోరుకుంటున్నామో స్పష్టం చేసారు. అటు ఢిల్లీలో రాష్ట్ర పరిణామా ల పైన పార్టీ అధినాయకత్వంతో రేవంత్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తేల్చి చెప్పిన రేవంత్‌పార్టీ ఎమ్మెల్యేల మీటింగ్స్ తో సీఎం రేవంత్ అప్రమత్తం అయ్యారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛా ర్జ్.. పీసీసీ అధ్యక్షుడితో కలిసి సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా తన వద్దకు రావాలని సూచించారు. తాను, పీసీసీ చీఫ్ ఎప్పుడూ అందుబాటులోనే ఉంటామని చెప్పు కొచ్చారు. ఎవరూ గీత దాటవద్దని హెచ్చరించారు. ఎవరైనా పార్టీని దాటి వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం పథకాలు అమలు చేసినా... విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందరితో చర్చించి అమలు చేస్తూ ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ఏకపక్ష నిర్ణయాలురైతు రుణామాఫీ కోసం 21 వేల కోట్లు వెచ్చించినా విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చిందని రాజ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతు భరోసాను పటిష్ఠంగా అమలు చేస్తే సరిపోయేదనే అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆర్ధిక పరిస్థితి గురించి ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిందని పేర్కొన్నారు. అందరికీ ఇళ్లు, రేసణ్ కార్డులు ఇవ్వలేనప్పుడు అర్హుల జాబితా ప్రకటించటం దేనికని ప్రశ్నించారు. చిన్న చిన్న పనులు చేసిన కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వటం లేదని.. రోడ్లు కూడా సరిగ్గా లేవని, ఈ సమయంలో కొత్త పథకాలు ఎందుకని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ మధ్య ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లుగా చెబుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ సైతం ఈ సమావేశంలో తన అభిప్రాయాలను స్పష్టం చేసారు. సీల్డ్ కవర్ లో సమస్యలునాలుగు గ్రామాల్లో సిలింగ్ లో భూములు కోల్పోయిన వారే మళ్లీ ఆ భూములను వినియోగించు కుంటున్నారని చెప్పుకొ చ్చారు. ఎన్నికల సమయంలో ఆ గ్రామాలకు కూడా ప్రచారానికి రానీయని విషయాన్ని గుర్తు చేసారు. ఒక్కో గ్రామంలో 40 నుంచి 60 ఎకరాల వరకు ఉందని చెప్పుకొచ్చారు. ఈ భూములను స్వాధీనం చేసుకొని అర్హులకు ఇవ్వాలని కోరినా పట్టించుకోవటం లేదని అనిరుథ్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. తాను కీలక అంశాలను సీల్డ్ కవర్ లో అందిస్తానని చెప్పారు. కాగా, ఈ అంశాల పైన సమావేశంలో పార్టీ ముఖ్యులు ఎవరూ స్పందించలేదని సమాచారం. మరి కొందరు ఎమ్మెల్యేలు సైతం తమ అభిప్రాయాలను స్పష్టం చేసారు.

# ఈ మార్గంలో 30 ప్రధాన రైళ్లు రద్దు దారి మళ్లింపు వందేభారత్ ఇలా



**కాజీపేట :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసారు. మరి కొన్ని దారి మళ్లిం చారు. ఈ నెల 10 నుంచి 20 వరకు 30 రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం సమీపంలో టెక్నికల్ పనుల నిర్వహణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. కాజీపేట-డోర్నకల్, డోర్నకల్-విజయవాడ మార్గంలో రైళ్లను రద్దు చేసారు. మొత్తం11 రోజుల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని.. మరి కొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తాయని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కీలక రూట్ లో 11 రోజుల పాటు పలు ప్రధాన రైళ్ల నిర్వహణలో మార్పు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్ లాకింగ్ పనుల నేపథ్యంలో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు 30 రైళ్ల రద్దు, దారి మళ్లింపు, ఆలస్యంగా నడుస్తాయని అధికారులు వెల్లడిం చారు. గోల్కొండ, భాగ్యనగర్, శాతవాహన సహా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను 11 రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మరో 9 రైళ్లను దారి మళ్లించగా... నాలుగు రైళ్లు గంట నుంచి గంట న్నార వరకు ఆలస్యంగా నడవనున్నాయి. సికింద్రాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్ 11 నుంచి 21 వరకు రద్దు చేసారు. అదే విధంగా సికింద్రాబాద్ -సిర్పూర్ కాగజ్‌నగర్ రైలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ని ఈ నెల 10 నుంచి 21 వరకు రద్దు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేసారు. గుంటూరు - సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ ని 10,11,15,18,19,20 తేదీల్లో రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ-సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్ 11,14, 16,18,19,20 తేదీల్లో రద్దు చేసారు. సికింద్రాబాద్- విశాఖ పట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుని కూడా 19,20 తేదీల్లో 75 నిమిషాలు ఆలస్యంగా నడవనుంది. దీంతో పాటుగా ఆదిలాబాద్ -తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్ 9,11,14, 18,19 తేదీల్లో గంటన్నర పాటు ఆలస్యంగా నడవనున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా విజయవాడ -నూజీవీడు మధ్య పనుల కోసం ఆరు రైళ్లను రద్దు చేసారు. రాజమహేంద్ర వరం - విజయవాడ, కాకినాడ - విజయవాడ రైళ్లను ఈ నెల 8న తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 7,8 తేదీల్లో ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు వెల్లడించారు.

# కాళేశ్వరంలో ఘనంగా ప్రారంభమైన మహాకుంభాభిషేక మహోత్సవాలు



**కాళేశ్వరం :** కాళేశ్వరంలో కొలువైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో శతచండి మహారుద్ర సహస్ర ఘటాభిషేక కుంభాభిషేక మహోత్సవాలు నేటి నుంచి ఆధ్యాత్మికంగా ప్రారంభమయ్యాయి. 42 ఏళ్ల తరువాత ఈ మహోత్సవాలు జరగడం విశేషం. నేటి నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు భక్తులను భక్తిశ్రద్ధలలో ముంచెత్తనున్నాయి .మహోత్సవం ప్రారంభ వేడుకగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్ఛారణలతో కాలినడకన త్రివేణి సంగమ గోదావరి నదికి చేరుకున్నారు. అక్కడ ఐదు కలశాలతో గోదావరి జలాలు సేకరించి కుంభాభిషేకానికి తీసుకువచ్చారు. ఆ తర్వాత గోపూజ, గణపతి పూజలతో మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అచ్చలాపురం రుత్వికులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ 1,108 కలశాలకు పూజలు చేశారు. మూడు రోజుల పాటు ఆలయం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో రంజిల్లనుంది. మహోత్సవాల కారణంగా ఈ మూడు రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను అధికారులు రద్దు చేశారు. గర్భగుడి దర్శనాలను కూడా నిలిపివేశారు. ఈ మహోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 9న ఉదయం 10:42 గంటలకు తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా మహాకుంభాభిషేకం జరగనుంది. అనంతరం పీఠాధిపతి అనుగ్రహభాషణం అందించనున్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం, అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా దాతలకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేస్తారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. కాళేశ్వరంలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి నెలకొనబోతోంది. కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా భారీగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసారు. భక్తులు ఈ మహోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు పిలుపునిచ్చారు.

# పురుషాంగం పునఃసృష్టి.. హైదరాబాద్ లో అరుదైన శస్త్రచికిత్స



**హైదరాబాద్ :** చిన్నతనంలో సున్తీ కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకడం వల్ల కోల్పోయిన పురుషాంగాన్ని మెడికవర్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్సతో పునరుద్ధరించారు. తొడ, పొట్ట ప్రాంతంలోని రక్తనాళాలు, మోచేతి నుంచి కండరాన్ని సేకరించడం ద్వారా పురుషాంగాన్ని రూపొందించి విజయవంతంగా అమర్చారు. 'ఏడాదిన్నర క్రితం చేసిన శస్త్రచికిత్సతో యువకుడు పూర్తిగా కోలుకున్నాడు. అంగ స్తంభన కోసం తాజాగా పినైల్ ఇంప్లాంట్ ఏర్పాటుచేశాం. రెండు దశల్లో జరిగిన ఈ చికిత్స విజయవంతమైంది' అని ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ రవికుమార్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దాసరి మధు వినయ్‌కుమార్ మీడియాకు వివరించారు.

'సోమాలియా దేశానికి చెందిన 20 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ జరిగింది. ఇన్‌ఫెక్షన్ సోకడంతో వైద్యులు పురుషాంగాన్ని తొలగించారు. వృషణాల కింద నుంచి మూత్రం వెళ్లేలా మార్గం ఏర్పాటుచేశారు. 18 ఏళ్లు వచ్చే నాటికి మూత్ర విసర్జనలో ఇబ్బందులు ఎదురవడంతో బాధితుడు మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రిని సంప్రదించాడు. ఈ నేపథ్యంలో ఇక్కడి వైద్యులు తొలుత మూత్ర విసర్జన సరిగా జరిగేలా ఓ శస్త్రచికిత్స చేశారు. తర్వాత పురుషాంగాన్ని పునఃసృష్టించాలని నిర్ణయించారు. మోచేయి ప్రాంతంలోని కండరాలతో..ఇందులో భాగంగా తొలుత రోగి ముంజేయి వద్ద మైక్రోవాస్క్యులర్ సర్జరీ ద్వారా రేడియల్ ఆర్టెరీ ఫోర్‌ఆర్మ్ ఫ్లాప్ విధానంలో పురుషాంగాన్ని రూపొందించి..రక్తనాళాలతో అనుసంధానంచేశారు. తర్వాత దాన్ని శస్త్రచికిత్సతో వృషణాల పైభాగంలో అతికించారు. మూత్రవిసర్జన పురుషాంగం ద్వారా జరిగేలా గొట్టాన్ని ఏర్పాటుచేసి మూత్రాశయానికి అనుసంధానించారు. ఏడాదిన్నర తర్వాత బాధితుడు స్పర్శ పొందగా..అంగస్తంభన కోసం తాజాగా వైద్యులు పిలైన్ ఇంప్లాంట్ అమర్చారు' అని వారు వివరించారు. ఇకపై బాధితుడు వివాహం చేసుకుని సంసార జీవితం గడపవచ్చని, గతంలో ఇన్‌ఫెక్షన్ కారణంగా వీర్యగ్రంథి దెబ్బతినడం వల్ల వీర్య ఉత్పత్తి మాత్రం జరగదని వెల్లడించారు. తెలంగాణలో ఇలాంటి శస్త్రచికిత్స మొదటిసారి జరిగిందన్నారు.

# అలవోకగా ఆడేశారు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీసను కూడా టీమిండియా అదిరే విజయంతో ఆరంభించింది



నాగ్‌పూర్: ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీసను కూడా టీమిండియా అదిరే విజయంతో ఆరంభించింది. వెటరన్ జడేజా (3/26)తో పాటు అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా (3/53) బౌలింగ్‌లో ఇంగ్లండ్‌ను కట్టడి చేయగా.. ఆ తర్వాత ఛేదనలో వైస్ కెప్టెన్ గిల్ (87), శ్రేయాస్ (59), అక్షర్ (52) కీలక అర్ధసెంచరీలతో ఆకట్టుకున్నారు. దీంతో గురువారం జరిగిన ఈ తొలి వన్డేలో భారత్ మరో 11.2 ఓవర్లుండగానే 4 వికెట్ల తేడాతో బోణీ చేసింది. అలాగే సిరీసలో 1–0 ఆధిక్యంలో నిలవగా.. రెండో వన్డే ఆదివారం కటక్‌లో జరుగుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. బట్లర్ (52), బెథెల్ (51) అర్ధసెంచరీలు సాధించగా, ఓపెనర్లు సాల్ట్ (43), డకెట్ (32) ఫర్వాలేదనిపించారు. ఆ తర్వాత ఛేదనలో భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా గిల్ నిలిచాడు. ఈ వన్డేలో పేసర్ హర్షిత్, ఓపెనర్ జైస్వాల్ అరంగేట్రం చేశారు.

భారీ భాగస్వామ్యాలతో..: ఛేదనలో భారత్ 19 పరుగులకే ఓపెనర్లు రోహిత్ (2), జైస్వాల్ (15) వికెట్లను కోల్పోయింది. కానీ బరిలోకి దిగిన గిల్, శ్రేయాసలతో పాటు బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన అక్షర్ పటేల్ ఇంగ్లండ్ బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. అలాగే వీరి మధ్య భారీ భాగస్వామ్యాలు నెలకొనడం విశేషం. ఆరంభంలో గిల్ నిదానం కనబర్చినా.. శ్రేయాస్ మాత్రం టీ20 ఆటతీరును రుచి చూపించాడు. బౌలర్ ఎవరైనా అలవోకగా బౌండరీలు సాధిస్తూ స్కోరు బోర్డును పరిగెత్తించాడు. ఆర్చర్ ఓవర్‌లో రెండు వరుస సిక్సర్లు బాదిన తను కేవలం 30 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. అందులో 44 పరుగులు బౌండరీల రూపంలోనే రావడం విశేషం. కానీ 16వ ఓవర్‌లో బెథెల్ అతడిని ఎల్బీ చేయడంతో మూడో వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే అతడి వికెట్ తీసిన సంబరంలో ఉన్న ఇంగ్లండ్‌కు ఆ తర్వాత చుక్కలు కనిపించాయి. శ్రేయాస్ అవుటయ్యాక గిల్ జోరు పెంచాడు. అటు కుడి–ఎడమ చేతి కాంబినేషన్ కోసం రాహుల్‌కన్నా ముందే ఐదో స్థానంలో అక్షర్‌ను బరిలోకి దించారు. తను వచ్చీ రాగానే బాదుడు ఆరంభించడంతో ఇంగ్లండ్ బౌలర్లకు దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. 60 బంతుల్లో గిల్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా.. అక్షర్ మాత్రం 46 బంతుల్లోనే పూర్తి చేశాడు. ఈ దశలో రషీద్ వరుస ఓవర్లలో అక్షర్, రాహుల్ (2)ల వికెట్లను తీశాడు. దీంతో నాలుగో వికెట్‌కు గిల్–అక్షర్ మధ్య నెలకొన్న 108 పరుగుల శతక భాగస్వామ్యం ముగిసింది. మరోవైపు శతకం పూర్తి చేస్తాడనుకున్న గిల్‌ను 37వ ఓవర్‌లో సకీబ్ పెవిలియన్‌కు చేర్చాడు. అప్పటికి జట్టు ఇంకా 14 పరుగుల దూరంలోనే ఉంది. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా జడేజా (12 నాటౌట్), హార్దిక్ (9 నాటౌట్) 68 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించారు.

ఆరంభం బాగున్నా..: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు మెరుపు ఆరంభం దక్కింది. ఓపెనర్ సాల్ట్ మాత్రం దూకుడైన ఆటతో భారత్‌ను భయపెట్టాడు. రాణా వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లోనైతే అతడు 6,4,6,4,0,6తో 26 పరుగులను రాబట్టాడు. మరో ఎండ్‌లో డకెట్ అడపాదడపా ఫోర్లతో సహకారం అందించాడు. అయితే అత్యంత ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి తొమ్మిదో ఓవర్‌లో బ్రేక్ పడింది. మూడో రన్ కోసం ప్రయత్నించిన సాల్ట్.. శ్రేయాస్ త్రోతో రనౌట్‌గా వెనుదిరగ్గా తొలి వికెట్‌కు 75 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక తర్వాతి ఓవర్‌లోనే డకెట్, బ్రూక్ (0)లను రాణా అవుట్ చేయడంతో ఒక్కసారిగా స్కోరు మందగించింది. రూట్ (19) స్వల్ప స్కోరుకే వెనుదిరిగాక బట్లర్, బెథెల్ జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈక్రమంలో బట్లర్ 31వ ఓవర్‌లో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. కానీ కాసేపటికే అక్షర్‌కు చిక్కడంతో ఐదో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత బెథెల్ కూడా అర్ధసెంచరీ పూర్తి చేసినా.. మిగతా బ్యాటర్ల నుంచి సహకారం కరువైంది. జడేజా పొదుపైన బౌలింగ్‌తో పాటు బెథెల్ వికెట్ తీశాడు. 44వ ఓవర్‌లో ఆర్చర్ 4,6,4తో 16 రన్స్‌తో అదరగొట్టాడు. కానీ మరో నాలుగు ఓవర్లలోనే జట్టు ఇన్నింగ్స్ ముగిసింది.

స్కోరుబోర్డుఇంగ్లండ్: సాల్ట్ (రనౌట్) 43బీ డకెట్ (సి) జైస్వాల్ (బి) రాణా 32బీ రూట్ (ఎల్బీ) జడేజా 19బీ బ్రూక్ (సి) రాహుల్ (బి) రాణా 0బీ బట్లర్ (సి) పాండ్యా (బి) అక్షర్ 52బీ బెథెల్ (ఎల్బీ) జడేజా 51బీ లివింగ్‌స్టోన్ (సి) రాహుల్ (బి) రాణా 5బీ కార్స్ (బి) షమి 10బీ రషీద్ (బి) జడేజా 8బీ ఆర్చర్ (నాటౌట్) 21బీ సకీబ్ (స్టంప్) రాహుల్ (బి) కుల్దీప్ 2బీ ఎక్స్‌ట్రాలు: 5బీ మొత్తం: 47.4 ఓవర్లలో 248 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-75, 2-77, 3-77, 4-111, 5-170, 6-183, 7-206, 8-220, 9-241, 10-248బీ బౌలింగ్: షమి 8-1-38-1బీ హర్షిత్ రాణా 7-1-53-3బీ అక్షర్ పటేల్ 7-0-38-1బీ హార్దిక్ పాండ్యా 7-1-37-0బీ కుల్దీప్ 9.4-0- 53-1బీ రవీంద్ర జడేజా 9-1-26-3.భారత్: జైస్వాల్ (సి) సాల్ట్ (బి) ఆర్చర్ 15బీ రోహిత్ (సి) లివింగ్‌స్టోన్ (బి) సకీబ్ 2బీ గిల్ (సి) బట్లర్ (బి) సకీబ్ 87బీ శ్రేయాస్ (ఎల్బీ) బెథెల్ 59బీ అక్షర్ (బి) రషీద్ 52బీ రాహుల్ (సి అండ్ బి) రషీద్ 2బీ హార్దిక్ (నాటౌట్) 9బీ జడేజా (నాటౌట్) 12బీ ఎక్స్‌ట్రాలు: 13బీ మొత్తం: 38.4 ఓవర్లలో 251/6బీ వికెట్ల పతనం: 1-19, 2-19, 3-113, 4-221, 5-225, 6-235బీ బౌలింగ్: ఆర్చర్ 7-1-39-1బీ సకీబ్ 6.4-0-47-2బీ కార్స్ 5-0-52-0బీ రషీద్ 10-1-49-2బీ బెథెల్ 3-0-18-1బీ లివింగ్‌స్టోన్ 5-0-28-0బీ రూట్ 2-0-10-0.విరాట్‌కు గాయంస్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయం కారణంగా తొలి వన్డేకు దూరమయ్యాడు. బుధవారం రాత్రి తను మోకాలి నొప్పికి సమయంలో తెలిపాడు.

# తగ్గేదేలే అంటున్న బంగారం.. మూడో రోజూ జంప్



దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. ధరలు ఎప్పటికప్పుడు రికార్డు స్థాయికి చేరుతున్నప్పటికీ.. బంగారం కొనుగోలు విషయంలో జనాలు ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. ఇటీవల రూ. 86 వేల పైకి చేరిన బంగారం ధర ఆ తర్వాత కూడా స్థిరంగా పెరుగుతూనే ఉంది. తాజాగా రూ. 87 వేలు దాటింది.తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.87,400 వేలు ఉండగా.. 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.80 వేలుగా నమోదైంది. వెండి ధర ఐదు రోజుల తరువాత పెరిగింది. ఇవాళ కిలో వెండి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది.పెళ్లిళ్ళు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.కొనుగోలు దారుల ఆందోళన..బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేలు దాటింది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా .

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ కు బిగ్ షాక్

టాస్ సమయంలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడకపోవడం విషయాన్ని ప్రస్తావించాడు. కోహ్లీ కుడి మోకాలిలో నొప్పిగా ఉందనీ, అతను ఇప్పటికే ఈ విషయాన్ని తనతో చెప్పాడనీ, ఈ నేపథ్యంలోనే విశ్రాంతి ఇచ్చినట్టు తెలిపాడు. అయితే, కోహ్లీ గాయం సమస్య తీవ్రత ఎంత అనేదానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం జరుగుతున్న భారత్–ఇంగ్లాండ్ వన్డే సిరీస్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఆడనున్న ఏకైక టోర్నీ. ఇప్పటికే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ వరకు అందుబాటులో ఉండాటా? లేదా అనే విషయం భారత్ ను ఆందోళనకు గురిచేస్తోంది. ఇలాంటి సమయంలో కోహ్లీ గాయం మరింత గందరగోళాన్ని పెంచుతోంది.

ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న పాకిస్తాన్‌లో ప్రారంభం అవుతుంది. అయితే, భారత్ తన అన్ని మ్యాచ్‌లను ఫిబ్రవరి 20 నుండి దుబాయ్‌లో ఆడనుంది. కోహ్లీ మోకాలి గాయం అంత తీవ్రమైనది కాదనీ, ఇంగ్లాండ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఆడటానికి అతను సిద్ధంగా ఉంటాడనీ జట్టు యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

భారత్–ఇంగ్లాండ్ మధ్య రెండవ వన్డే మ్యాచ్ ఫిబ్రవరి 9న కటక్‌లో జరుగుతుంది, ఆ తర్వాత సిరీస్‌లోని చివరి మ్యాచ్



ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది. కగా, 2017 తర్వాత కోహ్లీ గాయం కారణంగా క్రికెట్ కు దూరంగా ఉండటం ఇది ఆరోసారి. భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా విరాట్ కోహ్లీ గాయం గురించి పెద్దగా సమాచారం ఇవ్వలేదు. రోహిత్ శర్మ మ్యాచ్ సందర్భంగా చెప్పినట్టుగానే.. 'కుడి మోకాలి నొప్పి కారణంగా విరాట్ కోహ్లీ తొలి వన్డేకు అందుబాటులో లేదు' అని బీసీసీఐ పేర్కొంది.మోకాలి నొప్పి కారణంగా బుధవారం నెట్ సెషన్‌లో కోహ్లీ ఎక్కువసేపు బ్యాటింగ్ చేయలేదని రిపోర్టులు పేర్కొంటున్నాయి. మ్యాచ్ కు ముందు గురువారం షటిల్ స్ప్రింట్ చేయడానికి బయటకు వచ్చినప్పుడు అతని కుడి మోకాలికి బ్యాండేజ్ కనిపించింది. అలాగే, కోహ్లీ సౌకర్యంగా ఉన్నట్టు కనిపించలేదు. ఫిజియోథెరపిస్ట్ కమలేష్ జైన్ కింగ్ కోహ్లీ కదలికలను గమనిస్తూ ఉన్నారు. గాయం పెద్దది కాకపోవడంతో ఇంకా స్కాన్ తీయలేదని సమాచారం. కోహ్లీ నేషనల్ క్రికెట్ అకాడమీ చెకప్ కోసం బెంగళూరుకు వెళ్తాడా లేదా ఇంగ్లాండ్ తో రెండో రి మ్యాచ్ కోసం టీమిండియాతో కలిసి కటక్‌కు వెళ్తాడా అనేది ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్ లో అనేక రికార్డులు సాధించిన విరాట్ కోహ్లీ.. వన్డే క్రికెట్‌లో 14,000 పరుగులకు దగ్గరగా ఉన్నాడు. ఈ మైలురాయిని చేరుకోవడానికి కోహ్లీకి ఇంకా 94 పరుగులు అవసరం. ఇంగ్లాండ్ తో జరిగే తర్వాతి రెండు మ్యాచ్ లలో కోహ్లీ ఆడితే ఈ రికార్డును అందుకోవడం సాధ్యమే.

# క్రికెట్‌లో కొత్త ఫార్మాట్.. 90 బంతుల్లో ఖేల్ ఖతం.. టీ20లను మించేలా..




క్రికెట్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ వస్తోంది. ట్రెండ్‌కు తగ్గట్లు జెంటిల్మన్ గేమ్‌లో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటి వల్ల మరింత మంది ప్రేక్షకులకు గేమ్ దగ్గరవుతోంది. ఒకప్పుడు క్రికెట్‌లో టెస్టులే ఉండేవి. ఆ తర్వాత ఆటలో వేగం పెంచడం, ఆడియెన్స్‌ను మరింత ఎంటర్‌టైన్ చేయాలనే ఉద్దేశంతో వన్డే ఫార్మాట్ ప్రవేశపెట్టారు. అది సక్సెస్ అయిన కొన్నేళ్ల తర్వాత టీ20 ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు హవా మొత్తం ఈ ఫార్మాట్‌దే. ప్రపంచ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా ఎన్నో క్రికెట్ లీగ్‌లు పుట్టుకొచ్చాయి. ఈ తరుణంలో జెంటిల్మన్ గేమ్‌లోకి మరో కొత్త ఫార్మాట్ ఎంట్రీ ఇచ్చింది. దాని గురించి ఇప్పుడు చూద్దాం..ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన దిగ్గజ ఆటగాళ్లతో లెజెండ్ 90 లీగ్ 2025 స్టార్ట్ అయింది. ఈ లీగ్‌లో ప్రతి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లే ఉంటాయి. ఇన్నింగ్స్‌కు 90 బంతుల చొప్పున ఆడిస్తారు. 5 మంది బౌలర్లు గరిష్టంగా మూడేసి ఓవర్ల చొప్పున బౌలింగ్ చేయొచ్చు. జట్టులో నుంచి ఒక బౌలర్ మాత్రం గరిష్టంగా 4 ఓవర్లు వేయొచ్చు. ఇన్నింగ్స్‌లోని తొలి 4 ఓవర్లను బౌలింగ్ పవర్‌ప్లేగా పరిగణిస్తారు. ఈ సమయంలో కేవలం ఇద్దరు ఫీల్డర్లు మాత్రమే సర్కిల్ అవతల ఉండాలి.పవర్‌ప్లే రూల్స్!11 నుంచి 15 ఓవర్ల మధ్య ఒక ఓవర్‌ను బ్యాటింగ్ పవర్‌ప్లేగా పరిగణిస్తారు. ఈ టైమ్‌లో సర్కిల్ అవతల ముగ్గురు ఫీలర్డను మోహరించొచ్చు. ప్రస్తుతం జరుగుతున్న లెజెండ్స్ 90 లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో నుంచి టాప్–2లో నిలిచిన జట్ల మధ్య ఫిబ్రవరి 17న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ ఫార్మాట్ గనుక సక్సెస్ అయితే ఇంటర్నేషనల్ క్రికెట్‌లో దీన్ని ప్రవేశపెట్టే అవకాశాలను కొట్టిపారేయలేం. మరి.. ఈ 90 బంతుల ఆట సక్సెస్ అవుతుందో లేదో చూడాలి.

# లోన్లు తీసుకున్న వారికి గుడ్‌న్యూస్.. వడ్డీరేట్లు తగ్గించిన ఆర్బీఐ



**ముంబై:** ఆర్బీఐ శుభవార్త తెలిపింది. కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను సవరించడంతో లోన్లు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. వడ్డీ రేట్లు తగ్గడంతో దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు.రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. 6.50 శాతం ఉన్న రెపో రేటును 6.25 శాతానికి తగ్గించామన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సమావేశంలోనే వడ్డీ రేట్లను తగ్గించడం గమనార్హం. గడిచిన ఐదేళ్లలో తొలిసారి రెపో రేటును తగ్గించడంతో సామాన్య ప్రజలకు ఊరట కలిగింది. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది.రెపో రేట్ల తగ్గింపుపై సమర్థనలోన్లపై ఈఎంఐ తగ్గించాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉంది. ఆర్‌బీఐ ఎంపీసీపై కూడా చాలా ఒత్తిడి ఉంది. గత కొన్ని సమావేశాల్లో ఎంపీసీలోని కొందరు సభ్యులు రెపో రేట్ల తగ్గింపును సమర్థించారు. కానీ ఎక్కువ మంది సభ్యులు మాత్రం రెపో రేటును మార్చకుండా అలాగే ఉంచాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా వడ్డీ రేట్లు తగ్గించాలని ఆర్బీఐపై ఒత్తిడి పెంచింది. అయితే సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెపో రేటులో సవరణలు చేస్తారని చాలామంది భావించినట్లుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఎస్‌బీఐ లాభం రూ.16,891 కోట్లు



**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024–25)లో డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ నికర లాభం రూ.16,891 కోట్లుగా నమోదైంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఆర్జించిన రూ.9,164 కోట్ల లాభం తో పోలిస్తే 84 శాతం వృద్ధి కనబరిచింది. 2024–25లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికంలో నమోదైన రూ.18,331 కోట్ల లాభంతో పోలిస్తే మాత్రం భారీగా తగ్గింది. మరిన్ని ముఖ్యాంశాలు..ఈ క్యూ3లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ.41,446 కోట్లకు చేరుకుంది. ఇదే కాలానికి బ్యాంక్ రుణాలు దాదాపు 14 శాతం వృద్ధి చెంది రూ.40.68 లక్షల కోట్లకు చేరినప్పటికీ, నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మాత్రం 0.19 శాతం తగ్గుదలతో 3.15 శాతానికి పరిమితమైంది.డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో బ్యాంక్ డిపాజిట్లు 9.81 శాతం వృద్ధితో రూ.52.3 లక్షల కోట్లకు పెరిగాయి. అందులో దేశీయ బ్రాంచీల్లోని కరెంట్ అకౌంట్, సేవింగ్ అకౌంట్ల (కాసా) డిపాజిట్లు 4.46 శాతం పెరిగి రూ.19.65 లక్షల కోట్లకు చేరాయి.“కస్టమర్ల ప్రాధాన్యాలు మారడంతో సమీక్ష కాలానికి బ్యాంక్ నికర వడ్డీ మార్జిన్ 3.15 శాతానికి తగ్గింది. కస్టమర్లు పొదుపు ఖాతాల కంటే అధిక వడ్డీ ఆదాయం అందించే ఎఫ్‌డీల్లో సొమ్ము జమ చేస్తున్నారు. అయితే, మార్జిన్ 3 శాతం కంటే తగ్గదు. గత త్రైమాసికంలో మొత్తం డిపాజిట్లలో 39.2 శాతానికి తగ్గిన కాసా అకౌంట్ల వాటా మళ్లీ పెంచడం కష్టమే”నని ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అన్నారు.ఆస్తుల నాణ్యత విషయానికొస్తే, డిసెంబరు చివరి నాటికి బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీఏ) 2.07 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు 0.53 శాతానికి జారుకున్నాయి. ఈ క్యూ3లో కొత్త రూ.3,823 కోట్ల రుణాలు మొండి పద్దులుగా మారాయని బ్యాంక్ తెలిపింది.

# వెస్టిండీస్ సూపర్ స్టార్ ఆండ్రీ రస్సెల్ సరికొత్త రికార్డు



ఆండ్రీ రస్సెల్ టీ20 క్రికెట్ లో 9000 పరుగులు మార్కును అందుకున్నాడు. అయితే, ఇందులో చెప్పుకోవాల్సిన విషయం అతను ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 9,000 పరుగులు పూర్తి చేసిన క్రికెటర్ గా నిలిచాడు. వెస్టిండీస్ స్టార్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 9000 పరుగులు పూర్తి చేసిన ప్లేయర్ గా ఘనత సాధించాడు. ఆండ్రీ రస్సెల్ కేవలం 5,321 బంతుల్లోనే ఈ మైలురాయిని చేరుకున్నాడు. అంతకుముందు టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 9000 పరుగుల మార్కును అందుకున్న రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన స్టార్ ప్లేయర్ గ్లెన్ మాక్స్‌వెల్ పేరిట ఉంది. మ్యాక్స్ వెల్ 5,915 బంతుల్లో 9000 పరుగుల రికార్డును అందుకున్నాడు. ఇప్పుడు మ్యాక్స్ వెల్ ను ఆండ్రీ రస్సెల్ అధిగమించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో ఆండ్రీ రస్సెల్ 25వ స్థానంలో ఉన్నాడు. 536 మ్యాచ్‌ల్లో 26.79 సగటుతో 169.15 స్ట్రైక్ రేట్‌తో 9004 పరుగులు సాధించాడు. ఇందులో 31 అర్ధ సెంచరీలు, రెండు సెంచరీలు ఉన్నాయి. టీ20 క్రికెట్ లో కెరీర్ లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ల జాబితాలో వెస్టిండీస్ మాజీ స్టార్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ టాప్ లో ఉన్నాడు. క్రిస్ గేల్ 463 మ్యాచ్‌ల్లో 14,562 పరుగులు చేశాడు.దుబాయ్ లో జరిగిన 20 27వ మ్యాచ్‌లో వెస్టిండీస్ ఆల్ రౌండర్ మార్కును అందుకున్నాడు.

## హిట్ కొట్టామనే ఆనందం నాగ చైతన్యకు ఒక్కరోజు కూడా మిగల్చలేదే..!



అక్కినేని నట వారసుడుగా ఎంట్రీ ఇచ్చాడు నాగచైతన్య. తాత, తండ్రి వారసత్వాన్ని నాగచైతన్య కొనసాగిస్తారని అభిమానులంతా భావించారు. అయితే నాగచైతన్య హీరోగా నిలబడటానికి నానా తంటాలు పడుతున్నాడు. నాగచైతన్య ఇప్పటి వరకు చాలా సినిమాల్లో నటించాడు . కానీ హిట్ కొట్టింది మాత్రం చాలా చాలా తక్కువే అని చెప్పాలి. చైతన్య కెరీర్‌లో ఇప్పటి వరకు బ్లాక్ బ్లాస్టర్ హిట్ ఒక్కటి కూడా లేదు.సరైన హిట్ కోసం చాలాకాలంగా వేచి చూస్తోన్న నాగ చైతన్య 'తండేల్' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. మూడేళ్లు ఈ సినిమా కోసం కష్టపడ్డ నాగ చైతన్య, ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్నాడు.అందరు అనుకున్నట్టుగానే సినిమా పాజిటివ్ రివ్యూస్‌ను సొంతం చేసుకుంది. సినిమా చూసిన ప్రేక్షకులు బాగుందని కితాబిస్తున్నారు.ఉత్తరాంధ్రకు చెందిన జాలరి పాత్రలో నాగ చైతన్య అద్భుతంగా నటించారు. అదే విధంగా సాయి పల్లవి సైతం ఆకట్టుకుంది.నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చేపల వేటకు వెళ్లే యువకుడిగా, ప్రేమికుడిగా, జాలరి గ్యాంగ్‌కు లీడర్‌గా, పాకిస్థాన్‌లో దొరికిపోయిన జాలరిగా ఇలా విభిన్న పాత్రల్లో నాగ చైతన్య మెప్పించారు.ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ ఆల్బమ్ అన్నమాట వినిపిస్తుంది.

## మోక్షజ్ఞ సరసన మెగా హీరోయిన్ ఖరారు?

నందమూరి నటసింహం బాలకృష్ణ కథానాయకుడిగా అద్భుతంగా దూసుకువెళుతున్నారు. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ సింగ్ కేసరి సినిమాలతో హ్యాట్రిక్ సాధించిన ఆయన డాకూ మహారాజ్ సూపర్ హిట్ తో డబుల్ హ్యాట్రిక్ కు రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ2 చేస్తున్నారు. ఇలా వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు.



## ప్రముఖ స్టార్ హీరోయిన్ ప్రైవేట్ వీడియో లీక్

టెక్నాలజీ పెరుగుతుందని ఆనందపడాలో లేదా..టెక్నాలజీ దుర్వినియోగం అవుతుందనే బాధపడాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. టెక్నాలజీ అభివృద్ధికి ఎంత దోహదపడుతుందో తెలియదు కానీ.. తప్పుదోవ పడుతుందని మాత్రం కచ్చింతంగా చెప్పవచ్చు. ఆ హీరోయిన్ రష్మిక మందన్నకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాను కుదిపేసిన సంగతి అందరికి తెలిసిందే. రష్మికను అసభ్యకరంగా చూపిస్తూ ఓ వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయిన సంగతి అందరికి తెలిసిందే.రష్మిక డీప్ ఫేక్ వీడియో సమయంలోనే ఇలాంటి వారిపై కఠన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. ఆ తర్వాత హీరోయిన్ కాజల్ ఆగర్వాల్ సైతం ఈ డీప్ ఫేక్ వీడియో బారిన పడ్డారు. తాజాగా పాకిస్తాన్‌కు చెందిన నటికి సంబంధించిన కొన్ని ప్రైవేట్ వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయ్యాయి. ఆ నటి మరెవ్వరో కాదు..మథిర ఖాన్. మథిర ఖాన్ 1992 ఫిబ్రవరి 25న కరాచీలో జన్మించింది.ఆమె అసలు పేరు



మెహ్రీన్ ఖాన్. ఆమె తన కెరీర్‌ను 2011లో పాకిస్తాన్‌లో ప్రారంభించింది. తరువాత ఆమె అనేక టెలివిజన్ షోలలో హోస్ట్‌గా చేసింది. ఆమె కొన్ని సినిమాలలో కూడా నటించింది.మథిర ఖాన్ తన వ్యక్తిగత జీవితం పలు వివాదాలకు దారి తీసింది. ఆమె తన అభిప్రాయాల కారణంగా చాలాసార్లు వివాదాలకు గురైంది. మథిర ఖాన్ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది.ంచిన కొన్ని బోల్డ్ కంటెంట్‌కు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మథిర ఖాన్ తానే కావాలని ఈ వీడియోలను రిలీజ్ చేసి ఉంటారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎందుకంటే మథిర ఖాన్ తన సోషల్ మీడియాలో బోల్డ్ కంటెంట్‌నే ఎక్కువగా షేర్ చేస్తుంటుంది.దీంతో ఈ పని ఆమె చేసి ఉంటారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.
మథిర ఖాన్ ప్రైవేట్ వీడియోలు, ఫోటోలను కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వాటిలో ఉన్న కంటెంట్‌ను చూసి అందరూ షాక్ అవుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్ సహా ఇతర ప్లాట్‌ఫామ్స్‌లో ఆమె బోల్డ్ ఫొటోలను పోస్ట్ చేస్తుంటుంది.

## వైరల్ గర్ల్ "మోనాలిసా".. రెమ్యూనరేషన్ ఎంతో తెలిస్తే షాక్..!



దరిద్రం ప్రతిసారీ తలుపు తడుతుంది. కానీ అదృష్టం మాత్రం లైఫ్ లో ఒక్కసారే తలుపు తడుతుంది అన్న త్రివిక్రమ్ సినిమాలోని డైలాగ్ కు మహా కుంభమేళా వైరల్ గర్ల్ మోనాలిసా స్టోరీ సరిగ్గా సరిపోతుంది. మొన్నటివరకు ఇల్లిళ్లు తిరుగుతూ పూసలు అమ్ముకున్న మోనాలిసా.. మహాకుంభమేళా పుణ్యమా అని ఒక్క సారిగా వైరల్ అయిపోయింది. ఒక్కరోజులో.. ఒకే ఒక్క వీడియోతో దేశం మొత్తాన్ని తన వైపు తిప్పుకుంది. ఫ్యాన్స్ ఆమె వీడియోను తెగ వైరల్ చేశారు. మోనాలిసా మోస్ట్ ఫేవరేట్ ఇండియన్ సెలబ్రిటి అంటూ కామెంట్స్ పెట్టారు. దీంతో ఆమెకు సినిమా అవకాశాలు కుప్పలుతెప్పలుగా వస్తున్నాయి.రోజుకు రూ. వెయ్యి రూపాయలు సంపాదించాలన్న లక్ష్యంతో మహాకుంభమేళాకు వచ్చిన మోనాలిసా.. నాలుగో రోజునుంచే వైరల్ కావడంతో ఇప్పుడు ఆమె వెంట నిర్మాతలు క్యూ కడుతున్నారు. ఇటీవలే ఓ సినిమాలో నటించేందుకూ అంగీకరించింది.
'ది డెయిరీ ఆఫ్ మణిపూర్' అనే సినిమాలో లీడ్ రోల్ లో నటించేందుకు మోనాలిసా ఒప్పేసుకుంది.ఇప్పటికే మోసాలిసాకు చిత్ర నిర్మాతలు రూ. 21 లక్షల చెక్ ఇచ్చారట. దీంతోపాటు లోకల్ బిజినెస్ వాళ్లు తమ సంస్థల పబ్లిసిటీ కోసం రూ. 15 లక్షలతో డీల్ కుదుర్చుకున్నారట. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రస్తుతం మోనాలిసా ముంబయిలో ఉన్నట్లు తెలుస్తోంది.మోనాలిసా ఏఐ సాంగ్స్ ట్రోల్..బాలీవుడ్ సూపర్ హిట్ సాంగ్ ముజ్ కో రానాజీ మాఫ్ కర్నా పాటకు వైరల్ గర్ల్ మోనాలిసా డ్యాన్స్ చేసినట్లు కొందరు ఆకతాయిలు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సాయంతో వీడియో చేసి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు.

## పాలాభిషేకాలతో ఫ్యాన్స్ 'విడాముయర్చి' సంబరాలు



అజిత్ కుమార్ నటించిన సినిమా థియేటర్లలోకి వచ్చింది. దీంతో అభిమానులు థియేటర్ల వద్ద పాలా భిషేకాలతో సందడిసందడి చేశారు. గురువారం విడుదలైన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌కు పరిమితమైనప్పటికీ కోలీవుడ్‌లో కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. విడుదల రోజు ప్రభుత్వం కూడా ఈ సినిమాకు సపోర్ట్ అందించింది.తమ అభిమాన హీరో అజిత్‌కుమార్ నటించిన చిత్రం రెండేళ్ల తర్వాత విడుదల కావడంతో ఆయన అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సినిమా విడుదలైన థియేటర్ల వద్ద సందడి చేస్తున్నారు. అజిత్ నటించిన 'విడాముయర్చి' గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. దీంతో థియేటర్ల వద్ద అజిత్ ఫ్యాన్స్ భారీ కటౌట్లు, బ్యానర్లు కట్టి పాలాభిషేకాలు చేశారు. మరికొందరు అభిమానులు సినిమా హిట్ కావాలని కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అజిత్ నటించిన 'తుణివు' 2023లో విడుదలైంది. గత యేడాది ఒక్క సినిమా కూడా విడుదలకాలేదు.దీంతో తమ హీరో సినిమా ఎప్పుడు విడదలవుతుందా అంటూ అభిమానుల ఎదురు చూపులకు ఎట్టకేలకు తెరపడింది. ఈ సినిమా మొదటి ఆటను గురువారం తమిళనాడులో రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 9 గంటలకు ప్రదర్శించారు. ఉదయం 8 గంటలకే థియేటర్లకు చేరుకున్న అభిమానులు బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ప్రేక్షకులతో సినిమా చూసిన త్రిషఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన త్రిష.. చెన్నైలోని ఓ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి సినిమా చూశారు. అలాగే, మరో హీరోయిన్ రెజీనా కెసాండ్రా, సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌తో పాటు అజిత్ తదుపరి చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'కి దర్శకత్వం వహిస్తున్న ఆధిక్ రవిచంద్రన్, ఈ సినిమాలో మరో కీలక పాత్రను పోషించిన వారిలో ఉన్నారు.


## నాగ చైతన్య తండేల్ మూవీ రివ్యూ

నాగచైతన్య, సాయిపల్లవిలది హిట్ కాంబో. వీరిద్దరూ ఇప్పటికే లవ్‌స్టోరీ సినిమా చేశారు. ఈ ఇద్దరూ హీరోహీరోయిన్లుగా గీతా ఆర్ట్స్ సంస్థ 'తండేల్' చిత్రాన్ని ప్రకటించడం, వాస్తవ కథతో ఈ చిత్రం రాబోతుందనే విషయం బయటకు రావడంతో సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. పైగా దేవిశ్రీ ప్రసాద్ పాటలు అందరినీ మెప్పించడం, అల్లు అరవింద్ పబ్లిసిటీ స్ట్రాటజీతో సినిమాకు మరింత హైప్ వచ్చింది. నాగచైతన్య కూడా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న తరుణమిది. ఈ సినిమాపై ఆయన ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. షూటింగ్ పూర్తయినప్పటి నుంచే ఽథియేటర్‌లో దుల్లగొట్టేద్దాం.. ఇక రాజులమ్మ జాతరే' అంటూ ప్రమోషన్ చేసిన ఈ సినిమా అంచనాలను చేరుకుందా? నాగచైతన్యకు హిట్ పడిందా? తెలుసుకోవాలంటే కథలోకి వెళ్లాల్సిందే.రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) మత్స్యకారులు కుటుంబానికి చెందిన వారు. చిన్నప్పటి నుంచి ఒకరంటే ఒకరికి ప్రాణం. సముద్రంలో చేపలు పట్టడం రాజు జీవనాధారం. తొమ్మిది నెలలు సముద్రంలో ఉంటే, మూడు నెలలు ఊర్లో ఉంటాడు. ఆ తొమ్మిది నెలలు రాజు, సత్య ఒకరికోసం ఒకరు విరహవేదనతో రగిలిపోతుంటారు. ఫోన్‌లో మాట్లాడే ఒక్క రోజు కోసం నెలంతా ఎదురు చూస్తుంటారు.



ఈ దూరం భరించలేని సత్య, వేటకు వెళ్తే ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో అనే భయంతో ఇక ముందు వేటకు వెళ్లవద్దని, ఊళ్లోనే ఉండి ఏదైనా పని చూసుకోమని చెబుతుంది. అలాగే అని మాటిచ్చిన రాజు, మళ్లీ సముద్రంలోకి వేటకు వెళ్లిపోతాడు. దాంతో రాజుపై అలకతో అతనికి దూరమవుతుంది. ఇద్దరి మధ్య మాట మంచి ఏమీ ఉండదు. సముద్రంలో వేటకు వెళ్లిన రాజు.. అతని బృందం22 మంది ప్రయాణించే బోటు తుఫాను తాకిడికి పొరపాటున పాకిస్థాన్ బోర్డర్‌లోకి ప్రవేశిస్తుంది. దాంతో అనుకోని పరిణామాలు ఎదురవుతాయి. పాకిస్థానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. దాంతో సత్య, రాజుల మధ్య దూరం మరింత పెరుగుతుంది. మళ్లీ వారిద్దరూ ఎలా కలిశారు? పాకిస్థాన్ చెర నుంచి ఎలా భయపడ్డారు అనేది కథ.ఉత్తరాంధ్ర మత్స్యకారుల జీవితంలో జరిగిన యదార్థ ఘటనల ఆధారంగా రూపొందించిన సినిమా ఇది. నిజ జీవితంలో ఈ కథ అందరికీ తెలిసిందే. వాస్తవిక కథను సినిమాగా తెరకెక్కించాలంటే కొంత సినిమాటిక్ లిబర్టీ, కమర్షియల్ అంశాలు జోడించక తప్పదు. దర్శకుడు చందూ మొండేటి అదే చేశాడు. తనకు ఇష్టం లేకుండా సముద్రం మీదకు వేటకు వెళ్లిన రాజుపై అలిగిన సత్యని చూపిసూ కథకు పునాది వేశాడు దర్శకుడు. ఇద్దరి మధ్య ప్రేమతో మొదలైన కథ దూరం, విరహంతోనే సాగుతుంది. నాయకుడి లక్షణాల కోసం రాజు పాత్రకు కొన్ని సీన్లు రాసుకున్నాడు. అవన్నీ కూడా బాగా వర్కవుట్ అయ్యాయి. ఇసుక తవ్వకాలు, యాస, భాష గురించి చెప్పిన సన్నివేశం ఇరికించిన భావన కలుగుతుంది. ఇలాంటి మట్టి కథల్లో కొన్ని సన్నివేశాలు నిజయతీగా, రియలిస్టిక్‌గా చూపించడమే ప్లస్ అవుతుంది. ఇక్కడ అది జరగలేదు. సినిమాటిక్ లిబర్టీ ఎక్కువ తీసుకున్నారు.

## 'తండేల్'ను నిలబెట్టింది నాగ చైతన్య కాదు అతనే.. లేదంటే సినిమా గల్లంతే.. !



అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.
ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు.
ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు.ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు.దేవి శ్రీ ప్రసాద్ మరోసారి తన మ్యూజిక్‌లోని మ్యాజిక్‌ను బయటపెట్టారు. తండేల్ సినిమాకు ఆయనే అసలైన హీరో.నేపథ్య సంగీతంతో కథలో లీనం అయ్యేలా చేయడంలో దేవి శ్రీ ప్రసాద్ పాత్ర ఎంతో ఉంది. ముఖ్యంగా సెంకడాఫ్‌ను తనదైన మ్యూజిక్ కట్టిపడేశాడు.ఈ సినిమా హిట్ వెనుక దేవి శ్రీ ప్రసాద్ కృషి ఉందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దేవి శ్రీ ప్రసాద్ లేకపోతే ఈ సినిమా లేదనే చెప్పాలి.

## బాబాయ్ బాలయ్య, అబ్బాయి ఎన్టీఆర్, ఇద్దరితో రొమాన్స్ చేసిన హీరోయిన్లు ఎవరో తెలుసా?



అబ్బాయి జూనియర్ ఎన్టీఆర్. తండ్రీ కొడుకులు ఇద్దరితో ఆన్ స్క్రీన్ రొమాన్స్ చేసిన హీరోయిన్లు ఎవరో తెలుసా. ఆ హీరోయిన్లు బాలయ్యకు హిట్ ఇచ్చారా.. తారక్ కు హిట్ ఇచ్చారా..? ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోల పక్కన నటించడానికి హీరోయిన్లకు వయస్సు తేడాను అస్సలు పట్టించుకోరు అంతే కాదు తండ్రి తో నటించిన హీరోయిన్ తో కోడుకు రొమాన్స్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదే ఫార్ముల ఈ జనరేషన్ లో కూడా నటుస్తోంది. నాగచైతన్య హీరోయిన్ తో నాగార్జున, ఎన్టీఆర్ హీరోయిన్లతో బాలయ్య.. ఇలా తండ్రీ కొడుకులు ఒకే హీరోయిన్ లతో ఆన్ స్క్రీన్ రొమాన్స్ చేస్తున్నారు. బాలయ్య, ఎన్టీఆర్ ఇద్దరితో స్టెప్పులేసిన బ్యూటీస్ ఎవరో తెలుసా..? బాలకృష్ణ - ఎన్టీఆర్ తో రొమాన్స్ చేసిన హీరోయిన్లలో ముందు కాజల్ అగర్వాల్ ను గురించి చెప్పుకోవాలి. ఇక్కడ వచిత్రం ఏంటంటే.. కొడుకులు నటించిన తరువాతే తండ్రులు ఆ హీరోయిన్లతో నటిస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఎన్టీఆర్ తో మూడు సినిమాలు చేసింది. బృందావనం, బాద్ షా , టెంపర్ ఈమూడు సినిమాల్లో నటించింది. ఈ మూడు సినిమాలు సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. ఎన్టీఆర్, కాజల్ కాంబినేషన్ హిట్ గా నిలిచింది.ఇక బాలయ్య కాజల్ కాంబినేషన్ లో సినిమాలు రాలేదని ఇండస్ట్రీలో పెద్ద చర్చే జరిగింది. అదే టైమ్ లో బాలకృష్ణతో అనిల్ రావిపూడి తెరకెక్కించిన భగవంత్ కేసరి సినిమాలో కాజల్ మెప్పించింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794